జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం








రంగారెడ్డి | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 224 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు

విచారణ ముమ్మరం చేసిన సిట్

మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్

**అమరావతి**

ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు- మిగతా3లో

# రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు



- ఏపీకి గేమ్ ఛేంజర్ ప్రాజెక్ట్...
- ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మైనింగ్ సంస్థ అయిన రియో టింటో.. భారత్‌కు చెందిన ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్‌తో అవగాహన ఒప్పందం
- మన దేశంలో లోకార్బన్ అల్యూమినియం ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఈ ఎంవోయూ జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు
- ఆంధ్రప్రదేశ్‌లోని ఓ పోర్టు సమీపంలోని ప్రాంతంపైనా ఫోకస్ పెట్టినట్లుగా ఊహాగానాలు

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీకి కొన్ని కీలక పెట్టుబడులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టు కూడా ఏపీకి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మైనింగ్ సంస్థ అయిన రియో టింటో.. గురువారం భారత్‌కు చెందిన ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మన దేశంలో లోకార్బన్ అల్యూమినియం ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఈ ఎంవోయూ జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ సంస్థను రెండు సంస్థలు - మిగతా3లో



# నెగ్గిన అవిశ్వాస తీర్మానం..

జీవీఎంసీ మేయర్ పీఠం కూటమిదే

వైకాపా కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా పార్టీని వీడడంతో 'కూటమి' బలం పెరిగింది


జీవీఎంసీలో మొత్తం 97 మంది సభ్యులు ఉన్నారు

**విశాఖ కార్పొరేషన్**

మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై 'కూటమి' ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ఇన్‌ఛార్జ్ కమిషనర్, కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభమైంది. వైకాపా కార్పొరేటర్లు ఒక్కొక్కరిగా పార్టీని వీడడంతో 'కూటమి' బలం పెరిగింది. జీవీఎంసీలో మొత్తం 97 మంది సభ్యులు ఉన్నారు. సమావేశానికి ఎక్స్‌అఫీషియో సభ్యులతో కలిపి 74 మంది కూటమి సభ్యులు హాజరయ్యారు. వీరంతా అవిశ్వాస తీర్మానానికి - మిగతా3లో

## ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం....

- భారత్, పాక్‌లోనూ ప్రకంపనలు
- ఆఫ్ఘనిస్థాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం నమోదు
- ఉత్తర భారత్‌లోని ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో ప్రకంపనలు
- పాకిస్థాన్‌లో పలు ప్రాంతాల్లో కంపించిన భూమి



## త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

- స్వయంగా ప్రకటించిన టెస్లా బాస్
- 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది
- ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను'
- ఎక్స్‌లో ఎలాన్ మస్క్‌పోస్ట్





## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్

- ఆలయ కమిటీ వెల్లడి
- చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడి
- ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు
- ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి

2

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు



- చంద్రబాబు దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం ఇది
- అన్యాయమైన రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని సమాధి చేస్తున్నారు
- మీ అప్రజాస్వామిక విధానాలకు దేవుడు, ప్రజలే గుణపాఠం చెప్తారు.
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**తాడేపల్లి:**

చంద్రబాబు అరాచకాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. "చంద్రబాబు.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని.. ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తూ, గూండాయిజం చేస్తూ, ప్రలోభాలు, బెదిరింపులకు దిగి విశాఖపట్నం మేయర్‌గా ఉన్న బీసీ మహిళను పదవినుంచి దించేయడం, మీరు చేస్తున్న దుర్మార్గపు రాజకీయాలకు ప్రత్యక్ష సాక్ష్యం" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. "ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం 98 డివిజన్లు ఉన్న విశాఖపట్నం కార్పొరేషన్‌లో వైఎస్సార్‌సీపీ గుర్తుపై పోటీచేసి 58 స్థానాలను మా పార్టీవాళ్లు గెలుచుకోగా, టీడీపీ కేవలం 30 సీట్లు మాత్రమే గెలిచింది. మరి మీకు మేయర్ పదవి ఏరకంగా వస్తుంది? ..బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ యాదవకులానికి చెందిన మహిళను మేం మేయర్ పదవిలో కూర్చోబెడితే, మీరు - మిగతా3లో



## విజయసాయి మాటలు నమ్మొద్దు

- ఆడియో రిలీజ్ చేసిన రాజ్ కసిరెడ్డి
- విజయసాయి ఒక బట్టేబాజ్...
- త్వరలోనే అతడి చరిత్ర మొత్తం చెబుతా
- ఏపీ లిక్కర్ స్కాం కేసులో రాజ్ కసిరెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- ఇప్పటి వరకు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన సిట్
- అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం వెలువరించిన రాజ్ కసిరెడ్డి




## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- తొలిసారి జైల్లో ఖైదీలకు సెక్స్ రూమ్స్
- ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు
- ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని తీర్పు ఇచ్చిన అక్కడి న్యాయస్థానం

2

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

ఈ మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు



ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి, పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.


# రెండు దశాబ్దాల తర్వాత 'బంధం' కలుస్తోంది!

ఎన్నో ఏళ్లుగా 'రాజకీయ కత్తులు' దూసుకుంటూనే ఉన్నారు.. ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూనే ఉన్నారు. వీరి వైరం సుమారు రెండు దశాబ్దాల నాటిది. ఒకప్పుడు కలుసున్న బంధం.. చాలా ఏళ్ల పాటు దూరంగానే ఉంటూ వచ్చింది. అది రాజకీయ వైరం కావడంతో ప్రజల్నే నమ్ముకుని పోరాటం సాగించారు. వారిలో ఒకరు ఉద్ధవ్ ఠాక్రే అయితే.. ఇంకొకరు రాజ్ ఠాక్రే. వరుసకు సోదర బంధం వారిది. కానీ శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే జీవించి ఉన్న కాలంలోనే రాజ్ ఠాక్రే బయటకు వచ్చేశారు. శివసేనలో విభేదాల కారణంగా రాజ్ ఠాక్రే అక్కడ ఇమడలేక బయటకు వచ్చేశారు. ఎమ్మెన్నెస్ అంటూ పార్టీ స్థాపించి తన ఉనికిని మహారాష్ట్రలో చాటుకునే యత్నం చేశారు. కానీ ఆయన ఆశించిన ఫలితాలు ఏమీ చూడలేకపోయారు. చివరకు ఉద్ధవ్ ఠాక్రేతో కలిసేందుకు సిద్ధమయ్యారు రాజ్ ఠాక్రే.

**శివసేనతో కలుస్తా..**

ప్రస్తుతం మహారాష్ట్రలో సైతం హిందీ భాషా యుద్ధం నడుస్తోంది. తమకు థర్డ్ లాంగ్వేజ్ గా హిందీని తప్పనిసరి చేయాలని కేంద్రం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వపు త్రి భాషా విధానంలో భాగంగా హిందీ థర్డ్ లాంగ్వేజ్ అంశాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శివసేన(యూబీటీ)తో పాటు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్మెన్నెస్ కూడా దీన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే తాము ఒక్కటిగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు రాజ్ ఠాక్రే తెలిపారు. ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తమ మధ్య ఉన్న విభేదాల్ని పక్కన పెట్టి రాష్ట్రం కోసం ఒక్కటవ్వాలని ఉందని పేర్కొన్నారు. శివసేనతో కలిసి పోరాటం చేయటానికి నిశ్చయించుకున్నానని, అది కూడా వారికి ఇష్టమైతేనే అంటూ రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇక్కడ మరాఠీల కమ్యూనిటీని రక్షించడంతో పాటు మరాఠీ భాషను కాపాడుకోవడం ముఖ్యమన్నారాయన.

**మరి ఉద్ధవ్ ఏమన్నారంటే..**





తనతో రాజ్ ఠాక్రే కలుస్తానంటే ఏమీ ఇబ్బంది లేదన్నారు. తమ మధ్య భేదాభిప్రాయల కారణంగా ఎవరికి వారు అన్నట్లు ఉంటున్నామని, రాజ్ వస్తానంటే తనకు అభ్యంతరం ఏమీ లేదన్నారు. కాకపోతే మరాఠీ కమ్యూనిటీని వ్యతిరేకించే శక్తులను వెంటబెట్టుకు రావద్దని తన కండిషన్ అంటూ ఉద్ధవ్ పేర్కొన్నారు. ' మన శత్రువర్గాన్ని ఇంటికి ఆహ్వానించి.. వారికి భోజన తాంబూలం ఇచ్చే సాంప?ద్రాయాన్ని రాజ్ ఠాక్రే వదిలేతేనే తనతో కలవచ్చన్నారు. ఇక్కడ ఇద్దరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో ఎమ్మెన్నెస్.. ఎన్డీఏకు దగ్గరై వారికి మద్దతిచ్చింది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిపై అసహనంతో ఉన్న రాజ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) తో కలవడానికి సిద్ధం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

**20 ఏళ్ల కిందటే.. బయటకు**

దాదాపు 19 ఏళ్ల కిందట బాలాసాహెబ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకువచ్చిన రాజ్ ఠాక్రే 2006 మార్చి తొమ్మిదో తేదీన ఎమ్మెన్నెస్ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి తమ పార్టీ తరపున అభ్యర్థులను బరిలోకి దింపారు. వీరిలో ఏకంగా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రశంసలు అందుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెన్నెస్‌కు 5.71 శాతం ఓట్లు పోలయ్యాయి. కానీ తరచూ పరాయిప్రాంతం వారిని ముఖ్యంగా ఉత్తరభారతీయులను లక్ష్యంగా చేసుకుని పదేపదే విమర్శించడంతో పార్టీ ప్రాబల్యం క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్కరే గెలవగా మొత్తంమీద 3.15 శాతం ఓట్లు పోలయ్యాయి. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం 2.25 శాతం ఓట్లు పోలైనప్పటికీ కల్యాణ్ నియోజక వర్గం నుంచి రాజు పాటిల్ ఒక్కరే గెలిచారు. అక్కడ నుంచి ఎమ్మెన్నెస్ గ్రాఫ్ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం తన పార్టీ ఉనికే ప్రమాదంలో పడిన సమయంలో ఎమ్మెన్నెస్ చీఫ్ రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ ను కలవడానికి సిద్ధమైనట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.

# కేంద్రంలో ఏం జరుగుతోంది?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చుంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చుమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక డోజ్ శాఖ అధిపతిగా వ్యవహరిస్తున్న టెక్ టైకూన్, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ భారత పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ టెస్లా బాస్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం. 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.



## కూతురి మామతో మహిళ పరార్

**లక్నో :** అలీగఢ్‌కు చెందిన మహిళ తన కూతురికి కాబోయే భర్తతో పరారైన ఘటన మరవకముందే, ఉత్తరప్రదేశ్‌లోని బదాయూలో దీనిని తలదన్నే ఘటన వెలుగులోకి వచ్చింది. మమత అనే 43 ఏళ్ల మహిళ తన కూతురి మామ శైలేంద్ర(46) అలియాస్ బిల్లుతో పరారైంది. వివరాల ప్రకారం.. మమత భర్త సునీల్ కుమార్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తూ నెలలో ఒకటి రెండుసార్లు మాత్రమే ఇంటికి వస్తుండేవాడు. ఈ మధ్యకాలంలో సునీల్ ఇంట్లో లేని సమయంలో మమత తరచుగా శైలేంద్రను ఇంటికి పిలిపించుకునేదని, అతడితో సంబంధం కొనసాగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజులకోసారి శైలేంద్ర తమ ఇంటికి వచ్చేవాడని, దీంతో తాము రూమును మార్చుకోవాల్సి వచ్చేదని మమత కుమారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు వాళ్లిద్దరూ కలిసి టెంపోలో పారిపోయారని తెలిపాడు.తాను కుటుంబ పోషణ కోసం బయటే ఎక్కువ గడపాల్సి వచ్చేదని, క్రమం తప్పకుండా భార్య మమతకు డబ్బులు పంపుతుండేవాడినని, అయితే ఆమె మాత్రం శైలేంద్రతో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆరోపించాడు. డబ్బు, బంగారంతో తీసుకొని అతనితో వెళ్లిపోయిందని వాపోయాడు. మహిళ పొరుగింటివారు కూడా సునీల్ ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదని, ఈ క్రమంలో శైలేంద్ర తరచూ మమత ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేవాడని, బంధువు కావడంతో ఎవరూ అనుమానించలేదని తెలిపారు. ఈ ఘటనపై సునీల్ కుమార్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, 43 ఏళ్ల మమతకు నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకమ్మాయికి 2022లో వివాహమైంది. ఈ క్రమంలో కుమార్తె మామ శైలేంద్రతో సంబంధం పెంచుకున్న మమత అతడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి చేరుకోవడంతో పరారైనట్టు తెలుస్తోంది.

## పుష్ప స్టెప్స్ వేసిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె హర్షితా కేజ్రీవాల్ వివాహం సంభవ్ జైన్‌తో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ సీనియర్ నేతలు, సన్నిహితులు హాజరయ్యారు. ఈ వేడుక సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బాంగ్రా నృత్యంతో అలరించగా, కేజ్రీవాల్ తన భార్య సునీతాతో కలిసి 'పుష్ప 2' పాటకు స్టెప్పులు వేశారు. 'పుష్ప 2' పాటకు కేజ్రీవాల్ స్టెప్పులు వేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.అయితే ఢిల్లీలోని ఓ హోటల్‌లో హర్షిత-సంభవ్ వివాహ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ తన సతీమణి సునీతతో కలిసి డ్యాన్స్ చేశారు. హీరో అల్లు అర్జున్-రష్మిక మందన నటించిన బ్లాక్‌బాస్టర్ మూవీ 'పుష్ప-2'సినిమాలోని 'సూసేకీ'అనే హిందీ వెర్షన్ పాటకు కేజ్రీవాల్ దంపతులు స్టెప్పులు వేశారు. వీరే కాకుండా ఈ వేడుకలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌లు చేశారు. వీరిద్దరి డన్యాన్స్‌లకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఇటలీ :** ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు 'ఏకాంత గదుల'ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైల్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్



జ్యోతిర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే2వ తేదీన ఓపెన్ చేయనున్నారు. ఈ విషయాన్ని బద్రీనాథ్ - కేదార్‌నాథ్ ఆలయ కమిటీ వెల్లడించింది. చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడించారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని మే 4 నుంచి భక్తుల కోసం తెరవనున్నట్లు వెల్లడించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలు కూడా ఉన్నాయి. చార్‌ధామ్ యాత్రలో ఈ దేవాలయాలు సందర్శన భాగంగా ఉంటాయి. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించి పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు. ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి. తిరిగి వేసవిలో ఈ ఆలయాల తలుపులు తెరుస్తారు. ఇక చార్‌ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు. ఈ యాత్ర నేపథ్యంలో గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఈ నెల 30 నుంచి తెరవనున్నారు.

# విజయసాయి మాటలు నమ్మొద్దు

**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఓ ఆడియో సందేశం వెలువరించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణల పట్ల ఆయన ఈ ఆడియో క్లిప్పింగ్ ద్వారా బదులిచ్చారు. ఏపీ లిక్కర్ స్కాంను దర్యాప్తు చేస్తున్న సిట్ వరుస నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో, రాజ్ కసిరెడ్డి అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం పంపడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి చెప్పే మాటలు నమ్మొద్దంటూ మీడియాకు రాజ్ కసిరెడ్డి ఆడియో విడుదల చేశారు. త్వరలోనే విజయసాయి బండారం బయటపెడతానన్నారు. పోలీసుల విచారణకు సహకరిస్తానని తెలిపారు. న్యాయపరమైన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత పోలీసులకు సహకరిస్తానని పేర్కొన్నారు. కొద్దిరోజులుగా తనపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు.

"సిట్ నోటీసులపై హైకోర్టును ఆశ్రయించా. మార్చిలో సిట్ అధికారులు మా ఇంటికి వచ్చారు. నేను లేనప్పుడు మా అమ్మకు నోటీసులు ఇచ్చారు. సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశా. న్యాయపరమైన రక్షణ తర్వాత విచారణకు హాజరవుతా. సాక్షిగా పిలిచి అరెస్ట్ చేసే అవకాశం ఉందని లాయర్లు చెప్పారు. అందుకోసమే న్యాయస్థానాన్ని ఆశ్రయించాను" అని రాజ్ కసిరెడ్డి తెలిపారు.



ఆడియో క్లిప్పింగ్ లో రాజ్ కసిరెడ్డి ఏమన్నారంటే... "లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి సిట్ అధికారులు నాకు రెండు సార్లు నోటీసులు పంపారు. నాపై వచ్చిన ఆరోపణల పట్ల నేను న్యాయపరంగా పోరాటం చేస్తున్నా. సిట్ నోటీసులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయపరమైన రక్షణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాను. ముందస్తు బెయిల్ కోసం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నా. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదు. న్యాయపోరాటం ముగిశాక మీడియాను పిలిచి విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం చెబుతా" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కసిరెడ్డి... విజయసాయిని 'బట్టేబాజ్ మనిషి' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఒకవైపు వాదనలు విని మీడియాలో వార్తలు ప్రసారం చేయొద్దని, తన వాదన కూడా వినాలని, త్వరలోనే మీడియా ముందుకు వచ్చి విజయసాయి వ్యవహారంతో సహా అన్ని విషయాలు చెబుతానని వెల్లడించారు. కాగా, సిట్ నోటీసులకు తాను స్పందించానని రాజ్ కసిరెడ్డి వెల్లడించారు. నోటీసులపై తన న్యాయవాదులను సంప్రదించగా, సిట్ మిమ్మల్ని సాక్షిగా పేర్కొంటోందని, అయితే అరెస్ట్ చేసే అవకాశముందని వారు చెప్పారని వివరించారు. తనకు సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చిందని కసిరెడ్డి ఆడియోలో అంగీకరించారు. మొదటి నోటీసు తాను లేని సమయంలో తన తల్లికి ఇచ్చారని, రెండో నోటీసు మెయిల్ ద్వారా పంపి మరుసటి రోజే విచారణకు రమ్మన్నారని తెలిపారు. విచారణకు సహకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే తనను ఎందుకు విచారణకు పిలుస్తున్నారో స్పష్టం చేయాలని సిట్ ను కోరినట్లు తెలిపారు.

# యాక్టివ్ పాలిటిక్స్‌లోకి విజయసాయి

**నెల్లూరు :** రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు.అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లూ పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది.ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు.దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో



చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట.అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు.గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టీవ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

# మళ్లీ నెల్లూరుకు అనిల్

**నెల్లూరు :** మాజీ మంత్రి అనిల్ కుమార్ మరోసారి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి రెండు సార్లు గెలిచిన అనిల్ కుమార్ ను 2024 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నరసరావుపేట ఎంపీగా పంపారు. అప్పట్లో ఎంపీతో పాటు స్థానిక నేతలతో అనిల్ కుమార్ యాదవ్ కు పొసగకపోవడంతో ఆయనను పార్లమెంటుకు పంపాలన్న ఉద్దేశ్యంతో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా జగన్ నిలబెట్టారు. అయితే గత ఎన్నికల్లో కేవలం మూడు పార్లమెంటు స్థానాల్లోనే గెలవడం, అనిల్ కుమార్ యాదవ్ కూడా ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన తిరిగి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది. వరసగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో సమావేశమయిన తర్వాత ఆయనకు క్లారిటీ వచ్చినట్లుంది. అందుకే తిరిగి ఆయన నెల్లూరు జిల్లా పాలిటిక్స్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా తిరుగుతూ పార్టీ క్యాడర్ ను తిరిగి ఉత్తేజం చేసే ప్రయత్నం అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు వరకూ నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. కానీ 2024 ఎన్నికల్లో పూర్తిగా ఫ్యాన్ పార్టీ పట్టు కోల్పోయింది. గెలిచే స్థానాల్లో కూడా ఓటమి పాలయింది. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ ను తిరిగి నెల్లూరు జిల్లాకు పంపాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన మాటలను, ఆహార్యం చూస్తుంటే అర్థమవుతుంది. నెల్లూరు జిల్లా అనిల్ కుమార్ సొంత ప్రాంతం కావడంతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడంతో అనిల్ ను తిరిగి జిల్లానుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని




తెలిసింది. ఈ మేరకు జగన్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో నెల్లూరు జిల్లాలో తిరిగి పట్టు నిలుపుకునేందుకు అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా, అధికారంలో ఉండగా ఫైర్ బ్రాండ్ గా ముద్ర పడిన అనిల్ సేవలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే వినియోగించుకోవాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.అయితే మరొక ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతుంది. అనిల్ కుమార్ యాదవ్ వెంకటగిరి వైపు పడిందని పెద్దయెత్తున సోషల్ మీడియాలో క్యాంపెయిన్ జరుగుతుంది. అయితే వెంకటగిరిలో ఇప్పటికే ముఖ్యమైన నేత నేదురుమిల్లి రామ్ కుమార్ రెడ్డి ఉండటంతో ఆయనను తప్పించి అనిల్ కుమార్ యాదవ్ ను పంపుతారని అనుకోలేం. ఆయనకు తిరిగి నెల్లూరు టౌన్ నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కనపడుతుంది. అనిల్ కూడా తనకు పట్టున్న నెల్లూరు పట్టణం నుంచి తిరిగి పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రసుతం నెల్లూరు సిటీ,రురల్ కో ఆర్డినేటర్ గా అనిల్ కుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. మొత్తం మీద వైసీపీ ఫైర్ బ్రాండ్ మళ్లీ యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

అధికార దుర్వినియోగం చేస్తూ, కోట్లాది రూపాయలతో ప్రలోభపెట్టి, పోలీసులను దుర్వినియోగం చేస్తూ, బెదిరిస్తూ, అప్పటికీ లొంగకపోతే మా పార్టీ కార్పొరేటర్లు విడిది చేసిన హోటల్‌పై మీ నాయకులతోనూ, పోలీసులతోనూ దాడులు చేయించారు. దీనికి సంబంధించిన సీసీ కెమెరా వీడియోలు ఇప్పుడు ప్రజల ముందే ఉన్నాయి. మరి దీన్ని ప్రజాస్వామ్యం అంటారా? అవిశ్వాసం ప్రక్రియ స్వేచ్ఛగా జరిగిందని అనుకోవాలని అంటారా? అధికార దుర్వినియోగం కాదా ఇది?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. "మరో ఏడాది గడిస్తే ఇప్పుడున్న కౌన్సిల్ పదవీకాలం పూర్తవుతుందని తెలిసీ, మళ్లీ ఎన్నికలు వస్తాయని తెలిసి కూడా, ప్రజలకు ఫలానా మంచి చేశాను అని చెప్పి ఓట్లు అడిగే ధైర్యం చంద్రబాబూ.. మీకులేదు. అందుకే అన్యాయమైన రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని సమాధి చేస్తున్నారు. మీ అప్రజాస్వామిక విధానాలకు దేవుడు, ప్రజలే గుణపాఠం చెప్తారు. ఇన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు గురిచేసినా తలొగ్గక పార్టీవైపు, ప్రజలవైపు నీతి, నిజాయితీగా నిలబడి చిత్తశుద్ధి చాటుకున్న వైయస్సార్‌సీపీ కార్పొరేటర్లను, అలాగే వామపక్షాలకు చెందిన కార్పొరేటర్లను అభినందిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమకు అధికారం లేకపోయినా అధికార దుర్వినియోగం, కండబలంతో వాటిని చేజిక్కించుకోవడానికి చంద్రబాబుగారి కుటిల ప్రయత్నాలను దీటుగా ఎదుర్కొని నిలబడుతున్న మా పార్టీ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు మరోసారి హ్యాట్సాప్ చెప్తున్నా" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

-మొదటిపేజీ తరువాయి

వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

## నెగ్గిన అవిశ్వాస తీర్మానం..

-మొదటిపేజీ తరువాయి

మద్దతుగా ఓటు వేయగా.. కౌన్సిల్ సమావేశాన్ని వైకాపా సభ్యులు బహిష్కరించారు. దీంతో మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పదవిని కోల్పోయారు.

కూటమి నేతల సంబరాలు..

వైకాపా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో జీవీఎంసీ కార్యాలయం వద్ద కూటమి నేతలు సంబరాల్లో మునిగితేలారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి వేడుకలు చేసుకున్నారు.

## రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు

-మొదటిపేజీ తరువాయి

ప్రమోట్ చేస్తున్నాయి. గ్రీన్‌కో, ఏఎం గ్రీన్ కలిసి దీనిని ఏర్పాటు చేశాయి.మరోవైపు అల్యూమినియం ప్లాంట్ ఏర్పాటు ద్వారా పదేళ్ల తర్వాత రియో టింటో భారతదేశంలోకి మళ్లీ అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రతిపాదిత అల్యూమినియం ప్లాంట్ ద్వారా ఏడాదికి ఒక మిలియన్ టన్నుల ప్రైమరీ అల్యూమినియం, 2 మిలియన్ టన్నుల అల్యూమినా ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. ఈ రెండూ గాలి, సౌర శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా శక్తిని పొందుతాయి. ఈ ప్రాజెక్టు తొలి దశలో 5 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని ఓ పోర్టు సమీపంలోని ప్రాంతంపైనా ఫోకస్ పెట్టినట్లుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం 42 వేల నుంచి 58 వేల కోట్ల వరకూ పెట్టుబడి పెట్టొచ్చని వార్తలు వస్తున్నాయి.మరోవైపు అల్యూమినియానికి అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. తేలికగా ఉండటం, రీసైక్లింగ్ చేయడానికి అనువుగా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ ఉంది. ముఖ్యంగా ఆటో, నిర్మాణ రంగంలో అల్యూమినియానికి ఎక్కువ డిమాండ్ ఉంది. మరోవైపు అల్యూమినియం ఉత్పత్తిలో మనదేశం రెండో స్థానంలో ఉంది. ఇక ఏపీకి సంబంధించి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో కీలక ప్రాజెక్టులు వస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన కూడా చేసిన సంగతి తెలిసిందే. అలాగే బీపీసీఎల్ రిఫైనరీ ప్రాజెక్టు, ఆర్సెలార్ - మిట్టల్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నాయి.

## తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

**తిరుపతి :** అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి.జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది.పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం సాధించగా?తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డి స్వయాన సోదరుడు ద్వారకనాథ రెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున శంకర్ యాదవ్ ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందగా..2019, 2024 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు వైసిపి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి వరకు నియోజకవర్గ టిడిపి ఇంన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ టికెట్ ఆశించినా జయచంద్ర రెడ్డి అనే కొత్త నేతకు టికెట్ ఇవ్వడంతో ఆయన 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జయ చంద్రా రెడ్డి, శంకర్ యాదవ్ మధ్య విభేదాలు మొదలయ్యాయట.ఎన్నికల తర్వాత తంబళ్లపల్లి వ్యవహారం టీడీపీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. శంకర్ యాదవ్, జయ చంద్రారెడ్డిలు ఇద్దరు ఒకే పార్టీలోనే ఉన్నా రెండు వర్గాలుగా విడిపోవడంతో కొంత సమస్యగా మారింది. ఇద్దరూ తమ వర్గాలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అప్పుడప్పుడూ వారు బలప్రదర్శనకు ప్రయత్నిస్తూనే ఉన్నారంట.దీంతో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిరించేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నిస్తోంది. అన్నమయ్య జిల్లా మంత్రిగా ఉన్న రాంప్రసాద్ రెడ్డి తంబళ్లపల్లి వ్యవహారాన్ని చెక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం ఇద్దరూ కలిసి పనిచేయకపోతే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని పార్టీ పెద్దలు సర్ధిచెప్పే ప్రయత్నం చేస్తున్నారంట. ఈ వ్యవహారాన్ని చిలికి చిలికి గాలివానలాగా మార్చొద్దని పార్టీ కోసం ఇద్దరూ సర్దుకుపోవాలని సూచిస్తున్నారంట.తంబళ్లపల్లిలో పార్టీని గాటిన పెట్టేందుకు టిడిపి అధిష్టానం సీరియస్ గా ప్రయత్నిస్తోంది.

## సంపాదకీయం

# వ్యవసాయాన్ని ముంచనున్న సోలార్ ప్రాజెక్టులు!

విద్యుత్ లేని ఆధునిక సమాజాన్ని ఊహించలేము. నిత్య జీవితంలో విద్యుత్ వాడకం పెరుగుతున్నది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి. శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితంగా గాలి, సూర్యరశ్మి, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 72 శాతం బొగ్గుతో తయారయ్యేది. ఇది చాలా ఖర్చుతో కూడుకోవడమే కాక, పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయాన్ని బలి పెట్టడాన్ని ప్రశ్నించాలి. గ్రామీణ వ్యవస్థను తీవ్రంగా ఛిద్రం చేసే ఈ సోలార్ ఉత్పత్తి రాష్ట్రాభివృద్ధికా? కార్పొరేట్ల కోసమా? తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయ్యే గాలి, సూర్యరశ్మి విద్యుత్‌ను ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం మోడీ పాలనా కాలంలో భారీగా పెరిగింది. అదానీ, అంబానీ, టాటా, బిర్లా లాంటి అతి పెద్ద కార్పొరేట్ కంపెనీలు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ అండదండలతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలంగా విధానాలను అమలు చేయించుకునే స్థితికి చేరాయి. ఆంధ్ర రాష్ట్రాన్ని తమ ప్రయోగశాలగా మార్చుకున్నాయి. రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చాటున లక్షల ఎకరాల భూములను ఈ కంపెనీలు కొనడం లేదా లీజు పద్ధతుల్లో స్వాధీనం చేసుకుంటున్నాయి. వ్యవసాయాన్ని ముంచేందుకు ఈ సోలార్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ప్రజల జీవితాలను ఛిద్రం చేసే కరువును కూడా 'కొందరు' ప్రేమిస్తారని చాలా సంవత్సరాల క్రితం ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ చెప్పారు. కరువును అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడే అధికారులు, పేదలకు ఇచ్చే బియ్యం అమ్ముకుని కార్లు, బంగ్లాలు కొనే రాజకీయ నాయకులు, కరువు పనుల పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకుని కొల్లగొట్టే కాంట్రాక్టర్లు కరువును ప్రేమిస్తారని ఆయన పరిశోధనాత్మకంగా విశ్లేషించారు. ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు కరువును ప్రేమిస్తున్నాయి. కరువు నుండి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయి. భూముల నుండి రైతులను ఖాళీ చేయిస్తున్నాయి. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సగటు వర్షపాతం తక్కువగా వుంటుంది. అందువల్ల వేడి ఎక్కువగా వుంటుంది. సంవత్సరంలో సుమారు 324 రోజులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఈ ప్రాంతంలో వుంది. ఇక్కడి పగటి వేడి, రాత్రి, పగలు వీచే గాలులు విండ్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అత్యంత అనుకూలంగా వున్నాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో ఈ జిల్లాల్లో భారీగా పెరిగింది. అనంతపురం జిల్లాలో 2022-23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్, 3,693.55 మెగావాట్ల గాలిమరల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌లో 89 శాతం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే తయారవుతుంది. అనంతపురం జిల్లాలో 43 శాతం, కర్నూలు 28, కడప 18 శాతం సోలార్ ఉత్పత్తి అవుతుంది. నీటి పంపింగ్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఐదు హైడ్రో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను కూడా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం జరిపిన అన్ని మంత్రివర్గ సమావేశాలు ఈ ప్రాంత భూములను సోలార్, విండ్ మిల్ కంపెనీలకు కేటాయించా యంటే కరువును వారు ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలిమరల విద్యుత్ ప్రాజెక్టులు కాకుండా అదనంగా మరో 38 గిగావాట్ల విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక గిగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 5 వేల ఎకరాలు కావాలి. అంటే 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 1,90,000 ఎకరాలు భూమి కావాలి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాల సర్వే పూర్తి చేశారు. ఇందులో అదానీ కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వనున్నారు. ఇది కాకుండా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో 10 వేలు, కళ్యాణదుర్గంలో 15 వేలు, పుట్టపర్తిలో 15 వేలు, రాప్తాడులో 5 వేల ఎకరాలు సేకరించనున్నారు. ఈ రకంగా భూములు సేకరించడాన్ని ప్రతిపక్షంలో వున్నప్పుడు విమర్శించిన తెలుగుదేశం ప్రస్తుతం అదే ఒప్పందాలను కొనసాగిస్తూ భూ సేకరణకు సిద్ధపడింది. సోలార్ కంపెనీలు ప్రారంభ రోజుల్లో భూములను కొనుగోలు చేసి విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేవారు. భూముల ధరలు పెరగడంతో పాటు కంపెనీలు కావాలనుకున్నంత భూమి ఒకే చోట సమీకరించుకోవడం కంపెనీలకు కష్టమైంది. దీంతో లీజు ఒప్పందాలు అని కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి కొత్త అవతారం ఎత్తాయి. రెవిన్యూ శాఖ మరియు ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా ప్రభుత్వం ఈ కంపెనీలకు సంపూర్ణంగా తోడ్పడుతున్నది. పంటలు పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఇప్పటికే కరువు జిల్లాల రైతులు వ్యవసాయం మీద విశ్వాసాన్ని కోల్పోయారు. నిరాశ, నిస్పృహలతో ఈ సోలార్ కంపెనీలకు లీజుకు ఇవ్వడానికి పోటీలు పడుతున్నారు. రైతులకు సాగునీరు ఇచ్చే అవసరం, పంట నష్టపరిహారాలు ఇవ్వాల్సిన అవసరం, గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోతుంది. అందుకే పాలకులు వ్యవసాయ వినాశకరమైన ఈ విధానాన్ని పెంచిపోషిస్తున్నారు. ఎకరాకు రూ.30 వేలు లీజు, 30 సంవత్సరాల వరకు అని కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. అధికార పార్టీల ఎం.ఎల్.ఏ లు, ఎంపీలు, స్థానిక పలుకుబడి కలిగిన నాయకులు రైతులను మభ్యపెడుతూ భూములు లీజుకు ఇచ్చేటట్లు ఒప్పిస్తున్నారు. రైతుల్లో వున్న సందేహాలు తీర్చకుండానే పెద్ద రైతులు భూములు ఇచ్చారని చెబుతూ మానసిక ఒత్తిళ్ళను పెంచి ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ లీజు ఒప్పంద పత్రాలు ఇంగ్లీషులో వుండడమే కాక, కనీసం 20-30 పేజీలు వుంటున్నాయి. ఇందులో వారు ఏం రాసుకున్నారో రైతులకు తెలిసే అవకాశం తక్కువ. కంపెనీలు రైతులతో చేసుకుంటున్న ఈ ఒప్పందాల్లో ప్రభుత్వ బాధ్యత ఏమిటో స్పష్టంగా లేకపోవడం అనేక సందేహాలను కలిగిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచుతామని కంపెనీలు అంటున్నాయి. ఒకవేళ లీజు మొత్తం సకాలంలో ఇవ్వకపోయినా, పెంచకపోయినా కోర్టుకు వెళ్లవచ్చు అని ఈ పత్రాల్లో రాశారు. కంపెనీ కేంద్ర కార్యాలయం ఎక్కడ వుంటే ఆ ప్రాంత కోర్టులో కేసు వేసుకోవాలని ఇందులో వుంది. ఉదాహరణకు అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలంలో లీజు ఒప్పందం చేసుకున్న 'అక్మే (ఎ.సి.ఎం.ఇ) ఉర్జా ఒన్' అనే కంపెనీ కేంద్ర కార్యాలయం హర్యానాలోని గుర్గావ్‌లో వుంది. ఈ కంపెనీపై వివాదం వస్తే సాధారణ రైతు అక్కడికి వెళ్లి కేసు వేయాల్సి వుంటుంది. ఇది ఆచరణ సాధ్యమేనా? లీజుకు ఇచ్చిన రైతు ఆ భూమిని అమ్మినా లేదా వాటాలుగా పంచుకున్నా కొన్నవారు లేదా వాటాదారులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు. కొత్త భూ యజమాని కూడా పాత ఒప్పందానికే కట్టుబడి వుండాలి. వందల మంది రైతుల నుండి తీసుకున్న వేల ఎకరాల భూమిని కంపెనీలు పూర్తిగా చదును చేస్తాయి. హద్దులు చెదిరిపోతాయి. 30 సంవత్సరాల తర్వాత ఎవరి భూమి ఎక్కడుందో గుర్తు పట్టడం అసాధ్యమవుతుంది. 30 సంవత్సరాలు భూమికి దూరమైన వ్యవసాయదారులు తిరిగి వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. కావున తమ భూములను కంపెనీలకు అమ్మడం అనివార్యంగా మారుతుంది. ఈ రకంగా వెనుకబడిన జిల్లాల్లోని లక్షల ఎకరాల భూమి ఇలా కొన్ని కంపెనీల చేతుల్లోకి వెళ్ళి లక్షలాది రైతులు నిరాశ్రయులుగా మారతారు. గ్రామీణ వ్యవస్థ ధ్వంసం అవుతుంది. పైనుండి నీటిని యంత్రాల మీదకు వేగంగా పడేటట్లు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం పాత పద్ధతి. కొత్త సాంకేతికతను ఉపయోగించి కింద నుండి పైకి నీటిని కొట్టేలా వేగంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ఈ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి పద్ధతి. దీని కోసం నీరు కావాలి. కరువు జిల్లాల్లో నీటి వనరులే తక్కువ. ఉన్న కొద్దిపాటి నీటి వనరుల నుండి హైడ్రో విద్యుత్ కంపెనీలకు నీటిని కేటాయిస్తున్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి

ఆయన ప్రజ్ఞ అసామాన్యం. కృషి అనితర సాధ్యం. తెలుగు రచయితగా, తెలుగు సినిమా ఆర్ట్ డైరెక్టరుగా, సంపాదకుడుగా, చిత్రలేఖనోపాధ్యాయుడుగా ఏ పని చేసినా అంకిత భావంతో, చిత్తశుద్ధితో, లక్ష్యంతో చేసేవారు. పగటి వేషాలు వేసినా, చిత్రాలను గీసినా, గేయాలు రాసినా, సంపాద కత్వం వహించినా, ప్రసంగాలు చేసినా, విద్యార్థులకు శిక్షణలు ఇచ్చినా, వారిలో సృజనాత్మకత పెంపొందించే కృషి సల్పినా పనిలో లీనమై చేసేవారు. తాతా రమేశ్ బాబు(1960 జనవరి 15 - 2017 ఏప్రిల్ 20) గుంటూరు జిల్లా భట్టిప్రోలు గ్రామంలో 1960 జనవరి 15 వ తేదీన బసవలింగం, బోలెం లక్ష్మీనరసమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం అంతా కృష్ణా జిల్లా లోనే గడచింది. ఉయ్యూరు, కైకలూరు, మొవ్వ, అవనిగడ్డ లలో తొమ్మిదవ తరగతి వరకూ చదువుకున్నారు. పదవ తరగతి మచిలీపట్టణం జైహింద్ హైస్కూల్ లోనూ, ఇంటర్మీడియట్, డిగ్రీలను ఆంధ్ర జాతీయ కళాశాల లోనూ చదువుకున్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో వుండగా మద్రాసు సినీ పరిశ్రమకు అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గా వెళ్ళవలసి వచ్చింది. అందువల్ల డిగ్రీ పూర్తి చేయలేక పోయారు. ఆయనకు చిన్ననాటి నుండి లలిత కళలు అన్నా, ఆటలు అన్నా చాలా ఇష్టం. అయిదారు తరగతుల్లో ఉన్నప్పుడు ఆయన ఈ బాలగేయం రాశారు. ఆ సమయంలోనే "బాల జ్యోతి"లో ఆయన గేయాలు కొన్ని అచ్చయ్యాయి. ఆ వయసులోనే బొమ్మలంటే చాలా ఇష్టం కలిగింది. వేద్దామంటే ఇంట్లో కుంచెల్లాంటివి ఏమీ ఉండేవి కావు. ఓ కర్రతో బొమ్మలు గీసేవారు. అలా చిత్రకళపై పట్టు పెంచుకున్నా ఇప్పటి వరకూ ఆధునిక పద చిత్రాలు, సూక్ష్మచిత్రాలు, 'అభినందన సందేశాల చిత్రాలు... అన్నీ కలిపి లక్షల్లో గీశారు. ఆయన పదవ తరగతి నుంచే గేయాలు రాయటం, నాటకాలు వేయటం మొదలు పెట్టారు. ఆయన రచనలు చాలా దిన, వార పత్రికలలో ప్రచురించ బడేవి. ప్రచురింపబడిన ఆయన పుస్తకాలు, అణువు పగిలింది (కవిత్వం), పిడికిలి (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు కథలు, విప్లవ రుతువు (కవిత్వం), తొలిగీతలు, దిద్దు బాటు (బొమ్మలాట), తయారు చేద్దాం (క్రాఫ్ట్ వర్క్), అసలు నిజాం (బొమ్మలాట), నాన్నో పులి (బొమ్మలాట), బొమ్మలాట (బొమ్మలు తయారు చేసి ఆడించటం), శుభాకాంక్షలు (అభినందన పత్రాలు), లయ (ఆకాశవాణి సమీక్షలు), నా దేశం (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు చిత్రకళ, బాలబంధు బివి జీవిత చరిత్ర. 2005వ సంవత్సరంలో మచిలీ పట్టణం నుండి వెలువడిన 'జనప్రభ' సాహిత్యమాస పత్రికకు ఆయన సంపాదకుడిగా వ్యవహ రించారు. 2006వ సంవత్సరంలో జాతీయ తెలుగు రచయితల మహాసభలకు ముఖ్య కార్యకర్తగా సేవలను అందించటమే కాక, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ స్వర్ణోత్సవాల నేపథ్యంలో యాభై ఏళ్ళ తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య వికాసాల సమీక్షగా వెలువడిన నూట పన్నెండు వ్యాసాల సంకల నం 'తెలుగు పసిడి' గ్రంథానికి ఉప సంపాదకునిగా ఉన్నారు. అలాగే 2007 సంవత్సరంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో ముఖ్య కార్యకర్తగా సేవలను అందించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో వివిధ రంగాలలో తెలుగువారి అరవై ఏళ్ళ ప్రగతి సమీక్షగా వెలువడిన 213 వ్యాసాల సంకలనం 'వజ్ర భారతి ' ఉద్గ్రంథానికి సంపాదక వర్గంలో ఉన్నారు. చిన్నప్పటి నుంచే ఆయనకు నాటకాలంటే ఇష్టం. నటన మీద ఇష్టంతో టీవీ ధారావాహికలు, చలనచిత్రాల్లో నటిస్తున్నా ఆయనకు నాటకాలతో అనుబంధం వల్లే జానపద కళల మీద ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా 'పగటి వేషాలు' అంటే చాలా ఇష్టం. పగటి వేషమంటే పగలు ధరించే మారురూపం. అర్జునుడు బృహన్నలగా, వేంకటేశ్వరుడు ఎరుకల సానిగా మారురూపాలు ధరించి ప్రశంసా పాత్రులు అయినారు. చదువురాని 'గొల్లబోయ'. 'వితంతువు' తదితర వేషాలు సామాజిక చైతన్యాన్ని రగిల్చాయి. ఆయన రంగస్థలం మీద "ఫలించని వంచన" నాటికలో కథానాయికగా, "ఏక్ దిన్ కా సుల్తాన్"లో మీసాల వెంకటరత్నంగా "మనుషు లొస్తున్నారు జాగ్రత్త"లో రెడ్డి గా, "క్రాంతి"లో రామారావుగా, "ది ఇన్సిడెంట్"లో బ్రాహ్మణుడుగా, "తాకట్టు"లో జ్ఞానేశ్‌గా, "కీర్తిశేషులు" నాటకంలో మురారిగా, ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో "రాంబాబు కాపరం"లో రాంబాబుగా, జాతీయ నాటకం నాదయోగిలో రామ రాయుడిగా , "అపూర్వ నరకం"లో తమిళ అయ్యరుగా, హైదరాబాద్ దూరదర్శన్‌లో "మొదటికే మోసం" బొమ్మలాటలో పప్పెట్‌గా, "సంసారం సాగరం" మెగా సీరియల్‌లో మంత్రగాడుగా, మినీ మూవీలో గంగిరెడ్డిగా, లయ సీరియల్‌లో వెంకటరావుగా, అబ్బాయి ప్రేమలో పడ్డాడు చలన చిత్రంలో గుండు అనుచరుడుగా నటించారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి తొలి రంగుల సినిమా బొమ్మలాటనూ వివిధ భారతిలో ఇవ్వటం, పగటి వేషాలు, సామాజిక ప్రయోజనం అనే అంశం మీద మూడు వారాల ధారావాహిక ప్రసంగాలు, గుడివాడ నాటక రంగం మీద మూడు వారాల ప్రసంగాలు ఇచ్చారు. గుడివాడ పురపాలక సంఘ అడుసుమిల్లి ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా 1985 నుండి పనిచేసి, సాంకేతిక విద్యలు నేర్పిస్తూ విద్యార్థులను ఉత్సాహ పరుస్తూ నూతన దృక్పథాన్ని ప్రేరేపించారు. ఇందుకు ఆయన తన సొంత డబ్బును సమకూర్చి, స్క్రీన్ ప్రింటింగ్, ఫోటో లామినేషన్, పెయింటింగ్స్, పప్పెటరీ విద్యను బోధిస్తూ, ఒక కొత్త పద్ధతిలో బొమ్మలు వేయడం ద్వారా పిల్లలకు డబ్బు సంపాదించే మార్గాన్ని నేర్పించారు. పిల్లలతో బొమ్మలను తయారు చేసి, పప్పెట్ షోలను ఇప్పించడం స్వీయధనంతో తాతా రమేష్ బాబు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ సంస్థ ఆర్థిక సమతా మండలి, శ్రీకాకుళంలో .కొన్ని వందల మంది బాలబాలికలకు, అంగన్వాడి కార్యకర్తలకు, నమూనాలు తయారు చేయటం, స్క్రీన్ ప్రింటింగ్, మొదలయిన అనేక కళలలో సృజనాత్మక శిక్షణ ఇచ్చారు. అయిదు లక్షలకు పైగా అభినందన పత్రాలు, సూక్ష్మ చిత్రాలు, నీటి తైల వర్ణ చిత్రాలు చిత్రించారు. తాతా రమేశ్ బాబు వివిధ సీరియళ్లలో నటించారు. ఆడది, సంసారం-సాగరం, లయ, ఎదురీత, గంగతో రాంబాలు, అడవిపూలు, శ్రావణ సమీరాలు, మూగ మనసులు, అమ్మనా కోడలా, ప్రియమైన శత్రువు, అగ్నిపూలు, ఆకాశమంత, జాబిలమ్మ, రాములమ్మ, పాపం పద్మనాభం, ఇద్దరు అమ్మాయిలు, రాణివాసం, మనసు-మమత, అలకనంద, ఇది ఒక ప్రేమకథ, రియల్ డిటెక్టివ్స్, తాళికట్టు శుభవేళ, ఆడువారి మాటలకు అర్థాలు వేరులే తదితరాలతో నటించారు. ఆయన రాంబాబు కాపురం, నాదయోగి (జాతీయ నాటకం), అపూర్వ నరకం, కూటి విద్య, యశోధర, వసతిగృహం తదితర ఆలిండియా రేడియో - విజయ వాడ స్టేషను నుండి నాటకాల్లో పాల్గొన్నారు. ఆకాశవాణి, దూరదర్శన్, ఇతర టీవీ కార్యక్రమాల్లో నటుడిగా, ప్రయోక్తగా, వక్తగా పాల్గొన్న బహుముఖీన ప్రతిభా విశేషాల్ని కలిగిన రమేశ్ బాబు అనేక సత్కారాలు, సన్మానాలూ పొందారు. చిత్రకళా సంసద్ రాష్ట్ర ఉత్తమ చిత్ర పురస్కారం, యునెస్కో క్లబ్ వారి అంతర్జాతీయ సాంస్కృతిక పురస్కారం,తిలక్ విశిష్ట సాహితీ పురస్కారం, శేషేంద్రశర్మ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఆం.ప్ర సాంస్కృతిక మండలి కృజి పురస్కారం, ఆం.ప్ర అధికార భాషా సంఘం భాషా సేవా పురస్కారం, జానపద కళామిత్ర పురస్కారం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం, విశ్వకళా మహోత్సవ పురస్కారం, తదితరాలు కాక, ఆయనకు 2015 ఉగాది పురస్కారం చిత్రలేఖనం విభాగంలో లభించింది. తాతా రమేశ్ బాబు గుడివాడలోని తన స్వగృహంలో 2017, ఏప్రిల్ 20 న మరణించారు.

# సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు

సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయమూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది. 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి. ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు



బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది. రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది. కేరళ పోరాటం ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది. కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు. రాజ్యాంగ సమాఖ్య సూత్రాలను కాపాడుకోవడానికి సకల ప్రయత్నాలు జరగాల్సిందే.

# తెలుగు చిత్రసీమలో ప్రథమ నేపథ్య గాయకుడు

"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వ సాధారణమే. అంతేకాక, ఆంజనేయ, రామాల యాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరా కాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావ దాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతు న్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధుర మైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు.

# భక్తులు వాహనాల నుండి బయటకు చెత్తను విసరడం మానుకోవాలి





**టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి**

**ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలలో భక్తులు తాము ప్రయాణం చేసే వాహనాల నుండి రోడ్లపై చెత్తను విసరడం మానుకోవాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా శనివారం ఉదయం మొదటి ఘాట్ రోడ్ లోని కుంకాల పాయింట్ (ఆఖరి మెట్టు) వద్ద ఆయన సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, తిను బండారాలు, వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి రోడ్ల పక్కన విసిరి వేస్తున్నారని చెప్పారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్త పోగయ్యిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమలలో భాగంగా మొదటి ఘాట్ రోడ్డులో ఈ చెత్తను తొలగించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 400 మంది



టీటీడీ సిబ్బందితో పాటు పోలీసులు, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో భాగమయ్యారని చెప్పారు. చెత్తను శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో రోడ్డుపై చెత్త విసరకుండా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులందరూ ఆ డస్ట్ బిన్ లలో చెత్త వేయాలి తప్పా వాహనంలో ప్రయాణిస్తూ రోడ్డుపై చెత్త విసరడం మంచి పద్ధతి కాదని అన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచేందుకు 6వేల మంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, వారి కృషిని, తిరుమల పవిత్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాల నుండి బయటకు చెత్త విసరడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా దిగువ ఘాట్ మార్గంలో ఎనిమిది ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త తొలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, వీజీవోలు సురేంద్ర, సదాలక్ష్మీ, ఇతర పోలీసు అధికారులు, పలు శ్రీవారి సేవకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# నాగమాణిక్యం ధన్యజీవి. గోపాలన్.

పోడూరు /ఆచంట, ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి న్యూస్. జీవితాంతం ఎర్రజెండాకు అండగా నిలిచిన అల్లం నాగమాణిక్యం అలియాస్ (నాగమ్మ) ధన్యజీవని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. ఆచంట వేమవరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ మహిళా సంఘం నాయకురాలు అమరజీవి అల్లం నాగ మాణిక్యం సంస్కరణ సభ శనివారం ఆమె ఇంటి వద్ద జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి కేతా గోపాలన్ పూలమాలు వేసే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కష్టాలను ఎదుర్కొంటున్న ప్రజలకు ఎర్రజెండా ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అల్లం నాగమ్మ 50 సంవత్సరాలు పాటు తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఆ జెండాకు చేయూతనిచ్చిన ఆమె చిరస్మరణీయు లు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు. మండల కమిటీ సభ్యులు గుత్తుల రంగారావు, తలుపురీరి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, సీనియర్ నాయకులు బండి రంగారావు, తోటపల్లి సత్యనారాయణ, కొండేటి సత్యనారాయణ, చదలవాడ చంటిబాబు, మైలే వెంకట్రావు, తమరాపు



దుర్గాప్రసాద్, బళ్లారి సత్యనారాయణ, ఆమె కుమారులు పాల్గొన్నారు. అల్లం నాగమల్లయ్య, సోమచంద్రయ్య తదితరులు

# సంస్కృత భాష నుండి అన్ని భాషలు ఉద్భవించాయి :జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు







**ఏప్రిల్ 18,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఈనెల 19, 20 తేదీలలో రెండు రోజుల పాటు సంస్కృత భారతి పూర్వ పూర్వకాలిక సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ... దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాల నుంచి ప్రముఖులు రావడంచాలా సంతోషంగా ఉందన్నారు. సంస్కృతం యొక్క గత వైభవాన్ని మళ్లీ తీసుకొచ్చేందుకు మీ కృషి మరువలేమన్నారు. సంస్కృతం భాష దైవభాష అని ప్రతి , సంస్కృతం సార్వజనిత భాషని అన్ని భాషలకు మూలమని, భాష యొక్క విశిష్టత తెలియజేసారు. లక్ష 30 వేల సంస్కృత భాష శిబిరాలని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది.సైన్సు, గణితము , ప్రతి సబ్జెక్టు కూడ సంస్కృతం నుంచి వచ్చిందన్నారు. 1981 వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు 44 సంవత్సరాలుగా సంస్కృతి భాషను సార్వజనిత భాషగా తీసుకురావాలని సంకల్పంతో ఎంతో కృషి చేస్తున్నారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉన్న మహనీయులతో మాట్లాడడం నాకు కలిగినటువంటి అదృష్టంగా భావిస్తున్నాను అని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఈ విద్యాలయము రెండు లక్షల మంది అధ్యాపకులు తయారు చేయడం శు భపరిణామన్నారు అంతేకాకుండా 80 లక్షల మందికి సంస్కృతాన్ని పరిచయం చేయడం మాములు విషయం కాదు అని అభినందించారు. సంస్కృతం నేర్చుకోవడం బాగుంటుంది అనే భావన కూడా నాలో కలుగుతుంది అని అన్నారు.ఈ విశిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నా అదృష్టంగా భావిస్తున్నన్నాను అని హర్షం వ్యక్తం చేశారు. శ్రీ శ్రీనివాసుని యొక్క ఆశీస్సులు మీ అందరికి ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల పర్యవేక్షణ



**బద్వేల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తొట్టిగారిపల్లె వనంపుల సచివాలయం పరిధిలోని అయ్యవారిపల్లె నందు స్వచ్యాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మరియు వ్యాధి నిరోధక టీకాల పర్యవేక్షణ మరియు ఎన్సీడీసీడీ సర్వే భాగంలో డాక్టర్ జె. వినయ్ కుమార్. హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య పర్యవేక్షించి వీ చెకింగ్ ఎలక్ట్రికల్ వస్తువులు ఏ విధంగా డిస్పోర్ట్ చేయాల్సింది నష్టాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీలు ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా టీకాలు కార్యక్రమంలో భాగంగా వ్యాధి నిరోధ టీకాలు సరైన సమయంలో సరైన టీకాలు వేస్తున్నారా లేదా అనేది పర్యవేక్షించి వ్యాధి నిరోధక టీకాలు యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామం నందు జరుగు సంక్రమణ ఆ సంక్రమణ వ్యాధుల యొక్క సర్వేను గురించి పర్యవేక్షించి వైద్య సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్. హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య. ఏఎన్ఎమ్స్. సిహెచ్ఓ. ఆశా కార్యకర్తలు. సచివాలయం సిబ్బంది. విద్యార్థులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముడియం సుబ్బమ్మ 7వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**బద్వేల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని తెలుగంగ కాలనీలో ఉన్నటువంటి ఆనంద వసతి గృహం నందు నిరాశయులకు ముడియం సుబ్బమ్మ 7.వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ముడియం చిన్ని కోడలు ముడియం స్వప్న వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుమారుడు ముడియం చిన్ని కోడలు ముడియం స్వప్న మరియు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... ఆసరా కోల్పోయిన అనాధ వృద్ధులకు తన వంతు సహాయ సహకార ఎల్లవేళల అందిస్తామని వారన్నారు. వృద్ధులకు తినుబండారాలను మరియు వృద్ధులకు రుచికరమైనటువంటి భోజనాన్ని వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా వృద్ధులకు అందజేశారు వారి తల్లిగారి అయినటువంటి ముడియం సుబ్బమ్మ వర్ధంతి సందర్భంలో గత ఏడు సంవత్సరముల నుండి పేదలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాల్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు ముడియం లక్ష్మీనరసయ్య. కోడలు రత్నమ్మతో పాటు కుటుంబ సభ్యులు. మరియు ఆనంద నిలయం నిర్వాహకులు పిడతల రవికుమార్ పాల్గొన్నారు.

## మూడు భాష రా ల ఏకపాత్రాభినయ సామ్రాట్ ఇనుమలకు సన్మానం





**పాలకొల్లు ఏప్రిల్ 19 ఏప్రిల్ ప్రజా జ్యోతి పొట్టి రాము** మూడు భాష ల ఏకపాత్రాభినయ సామ్రాట్ గా పేరొందిన పాలకొల్లు కు చెందిన బి యస్ ఎన్ యల్ విశ్రాంత ఉద్యోగి ఇనుమల వెంకటేశ్వరరావును విజయవాడచెందినకు తేజ ఆర్ట్స్ వారు విజయవాడ లో ఘనంగా సన్మానించారు. తేజ ఆర్ట్స్ నిర్వహించిన ఉగాది వేడుకలలో ఇనుముల వెంకటేశ్వర రావు సామ్రాట్ అశోక్ ఏకపాత్రను తెలుగులోను హిందీ లోను ప్రదర్శించినందుకు . ఇంగ్లీషు లో హామ్లెట్ ఏకపాత్రను ప్రదర్శించినందుకు నడింపల్లి ఇందిరాదేవి స్మారక ప్రతిభా అవార్డు, నగదు పురస్కారం, అందచేసి సత్కరించారు. ఏక పాత్ర పోషణలలో ప్రావీణ్యుడైన ఇనుముల వెంకటేశ్వరరావు పాలిదిన్ రాక్షసుడు, గబ్బిలం, కావ్య నాయకుడు వంటి ఏక పాత్రలను పలు చోట్ల ప్రదర్శించారు. ఇనుముల వెంకటేశ్వరరావు అవార్డు అందుకోవటం పట్ల పాలకొల్లు లోని పలువురు కళాభిమానులు ఆయనను అభినందించారు.

# టిటిడి గోశాలలో గోవుల గడ్డిని గత పాలకులు వదలలేదు

## టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు





**ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడారు. టిటిడి గోశాలలో ఆల్ ఇండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గోసంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్ , టిటిడి బోర్డు సభ్యులు, మీడియాతో కలిసి ఛైర్మన్ శనివారం పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, త్రాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం జరుగుతుందా తదితర అంశాలను గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. గోశాలలో గోవులు, పేయ దూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంత మంది ఫోన్ లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నా, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని ఛైర్మన్ చెప్పారు . గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత 10 నెలల్లో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న గోబెల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై మాకు తెలిసింది కొంతే, ఇంకా చాలా ఉందని చెప్పారు. టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అమ్ముకున్నట్లు తెలుస్తోందన్నారు. గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డా. హరినాథ్ రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఎవరిని గోశాలలోకి రానివ్వకుండా హరినాథ్ రెడ్డి నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యులను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారణే ఆరోపణలు ఉన్నాయన్నారు. టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఏసీబీ విచారణ కోరుతామని ఛైర్మన్ మాట్లాడారు.

ఈ సందర్భంగా టిటిడి బోర్డు సభ్యులు జి. భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, టిటిడి గోశాలలో గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారం చేసి, టిటిడి ప్రతిష్టతను పలుచన చేస్తున్న టిటిడి పూర్వ ఛైర్మన్ బి కరుణాకర్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టామని, వాటికి సంబంధించిన పూర్తి వివరాలు తమ దగ్గర ఉన్నాయన్నారు. చట్టాలనుండి తప్పించుకోలేరని మాట్లాడారు. టిటిడి గోశాలలో గత పాలకుల పాలనలో ఉన్న పూర్వ సంచాలకులు డాక్టర్ హరినాథ్ రెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యులుగా పనిచేసిన కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు, గడ్డి, ఇతర రాష్ట్రాల నుండి గోవుల కొనుగోలులో భారీగా అవకతవకలు, గోవులు ప్రసవం అయ్యాక గోవులు ఏమయ్యాయో పూర్తి స్థాయిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. టిటిడి గోశాలను వివాదం చేయవద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్, ఆల్ ఇండియా గోసంరక్షణ జనరల్ సెక్రటరీ కోటి శ్రీధర్ పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు చెత్తను కేటాయించిన స్థలంలోనే వెయ్యాలి: సి.ఐ సునీల్ కుమార్





**ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రతి గ్రామంలోనూ స్వచ్ఛత పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రధాన లక్ష్యమని తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ క్రమంలో తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అధికారులు చేశారు. ఆ తర్వాత స్థానిక నాయకులైన తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి కార్యదర్శి సాయి రాయల్ తో పాటుగా తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ పోలీస్ స్టేషన్ చుట్టు పక్కల గల చెత్తను స్వయంగా శుభ్రం చేశారు.ఈ సందర్భంగా సీఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చంద్రగిరి డి.ఎస్.పి ప్రసాద్ సూచనల మేరకు తిరుచానూరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టామని అన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా వాటికి కేటాయించిన స్థానంలోనే పడేయాలని కోరారు.ప్రజలందరూ తమ చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేసారు, స్వచ్ఛ తిరుచానూరుగా తీర్చిదిద్దాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు ఎస్సైలు సాయినాథ్ చౌదరి, జగన్నాథ్ రెడ్డి, అరుణ . గ్రామ పంచాయతి సిబ్బంది. సచివాలయ సిబ్బంది. గ్రామ సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# రేర్ ఎర్త్స్ పై 21 నుంచీ అంతర్జాతీయ సదస్సు

## మూడు రోజులు సాగే సదస్సులో 200 మంది దేశ, విదేశీ ప్రతినిధుల రాక



**ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఈ నెల 21 వ తేదీ నుంచీ తిరుపతిలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్ అంశంపై మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఎస్ వి యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం - పద్మావతి యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నాయి. ఈ సదస్సుకు సంబంధించిన వివరాలను యస్వీయూ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతి నాయుడు వెల్లడించారు. ముంబై కి చెందిన రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈ సదస్సుకు తోడ్పాటును అందిస్తూ ఉందన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే సమాంతర సదస్సుల్లో సుమారు 200 మంది దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని తెలిపారు. మంచి ప్రాధాన్యత కలిగినటువంటి అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు సదస్సు నిర్వాహకులు ప్రొఫెసర్ బి దేవప్రసాద్ రాజు ప్రొఫెసర్ ఎన్. జాన్ సుష్మా లను అభినందించారు. అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ మాట్లాడుతూ.. 21వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందన్నారు. ఈ ప్రారంభ సభకు పద్మావతి మహిళా యూనివర్సిటీ లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం వేదిక కానుందన్నారు. ప్రారంభ సదస్సులో ముఖ్య అతిథులుగా పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వెన్నం ఉమ, ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, థాయిలాండ్ కు చెందిన నఖోన్ పాథమ్ రాజ్ భట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జాక్రపాంగ్ కాయిఖో, ఇండోనేషియా కు చెందిన ప్రొఫెసర్ మిత్ర డి జమల్, ఎస్వీయూ పద్మావతి వర్సిటీ రిజిస్టర్లు ప్రొఫెసర్ భూపతి నాయుడు, ప్రొఫెసర్ ఎన్ రజని, రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డాక్టర్ ఎమ్మెల్వీ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సీకే జయశంకర్ , అధ్యక్షుడు డాక్టర్ దీపేంద్ర సింగ్ పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మావతి, ప్రొఫెసర్ ఆర్ పి విజయలక్ష్మి, డాక్టర్ ఎంఎల్వీ రెడ్డి, ప్రొఫెసర్ సి కె జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన





**బద్వేల్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** అగ్నిమాపక వారోత్సవాల సంధర్భముగా ఆరవ రోజు కేంద్రాధికారి యస్. నజీర్ అహ్మద్ సిబ్బందితో కలసి పోరుమామిళ్ళ పట్టణం లోని గవర్నమెంట్ హాస్పటల్ నందు యాజమాన్యంకు డాక్టర్లకు సిబ్బందికి అగ్ని ప్రమాద నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. హాస్పటల్ నందు అగ్నిప్రమాదము సంభవించినపుడు అందులో చిక్కుకొన్న పేషెంట్లకు ఎల రెస్క్యూ చేయవలెనో రెస్క్యూ మేథడ్ ద్వారా సిబ్బంది తో అవగాహన కల్పించారు. పై అంతస్తుల భవనం నుండి రెస్క్యూ మేథడ్ ద్వారా పేషెంట్లను తీసుకొని వచ్చు పద్దతులను డెమో ద్వారా ప్రయోగాత్మకంగా చేసి చూపించడం జరిగిందన్నారు. అగ్నిప్రమాదములు సంభవించినపుడు లిఫ్ట్ ఉపయోగించరాదని, కాలి మెట్ల మార్గాన్ని గాని అత్యవసర మార్గాన్ని కానీ ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్. వెంకట నాగేంద్ర. హాస్పిటల్ సిబ్బంది. అగ్నిమాపక సిబ్బంది, సుబ్బయ్య, సిద్దయ్య, సుహన్ బాష , మల్లికార్జున రెడ్డి, కేశవ, రవీంద్ర పాల్గొన్నారు.

## పేరు ఒకరిది పెత్తనం ఒకరిది



**ప్రజా జ్యోతి రిపోర్టర్ పామిడి** అనంతపురం జిల్లా పామిడి పట్టణం పామిడి %.స్త్ర% పాఠశాల నందు మిడ్ మీల్స్ పేరు ఒకరిది కాంటాక్ట్ ఒకరిదిఅయితే విషయం ఏమనగా మన పామిడి %.స్త్ర% పాఠశాల నందు మిస్ కాంట్రాక్టుగా చలామణిగా 2021 నుండి 2024 వైఎస్ఆర్ పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులుగా ఉన్న కే నబి రసూల్ మాజీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ పీరా ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్నాడని గుంతకల్లు ఎమ్మెల్యేగుమ్మనూరు జయరాం గారు పామిడి పట్టణ ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తన అభిమానంతో ఇవ్వడంతో ఇచ్చినందువలన కొన్ని నెలలు జరగక ముందే నబి రసూల్ భార్య బెదిరించి బయటకు పంపించడం జరిగినది 2021 అప్పుడు వైయస్సార్ గవర్నమెంట్ లో కమిటీ ఉపాధ్యక్షుడుఉన్న కే నబి రసూల్ ఇప్పుడు కూడా చలామణి చేస్తున్నాడు అని ప్రజల్లో వ్యక్తమవుగ ఉన్నాడని ఆరోపిస్తున్నారు సరిగ్గా పిల్లలకు కూడా ఆహారం సరిగా లేదని తల్లిదండ్రులతో ఫిర్యాదు చేస్తున్నారు కనుక కూటమి ప్రభుత్వం వచ్చినాక ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని యు సరిగ్గా ఆహారంపిల్లలకు అందాలనే కూటమి ప్రభుత్వంలో ఏ తప్పులు జరగకూడదని ప్రజలు ఆరోపిస్తున్నారు

## చెత్తను వృధా చేయకండి...

## చెత్తతో సంపద సృష్టి... :బొజ్జల సుదీర్ రెడ్డి





**ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** చెత్తను ఎవరూ వృధాగా పడేయ వద్దని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజలను కోరారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్ పేట ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెత్త నుంచి సంపద సృష్టించే పథకాన్ని ప్రారంభించారని, అందువల్ల ఎవరూ చెత్తను వృధాగా పారా వేయ వద్దని కోరారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్రీకాళహస్తి మండలం వెంకటాపురం గ్రామంలో జరిగిన వినాయకుడి గుడి కుంభాభిషేకం కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయకుమార్ నాయుడు, కంటా రమేష్, చెంచయ్య నాయుడు, స్థానిక ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు...

# రామాలయ ప్రాంగణంలో రైతుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు.






**కొత్తూరు ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్..** ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు. సీతారామాలయ ప్రాంగణం కొత్తూరు నందు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు సలహా సూచనలతో లోతుగెడ్డ తులసి వరప్రసాద రావు,లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సుని నిర్వహించడం అయింది. ఈ సదస్సుకు వ్యవసాయ శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ శాఖల సిబ్బందితోపాటు చాలామంది రైతులు రైతు కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం శృతిమించి చేయడం పంటలు దిగుబడి పెరుగుతుంది కాని భూమి విషితుల్యమై అది మానవ జాతి మనుగడకే ప్రమాదకరంగా మారుతుందని కావునా ఈ విషయాన్ని రైతులు గ్రహించి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రైతులు ఇలా రెండు నెలలకు మూడు నెలలకు ఒకసారైనా సమావేశం అయితే రైతులకి వివిధ పథకాల గురించి అవగాహన ఏర్పడుతుందని వారు ఆ పథకాలను సద్వినియోగం చేసుకొనే అవకాశం ఉంటుందనీ రైతులంతా కలిసి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు .అదేవిధంగా ఈ సదస్సులో వెంకటరావు, త్రినాధరావు రైతుకు సంబంధించిన అవగాహన పాటలతో రైతులను ఉత్తేజ పరిచారు. రైతులు కూడా ఉత్సాహంగా తమ అనుభవాలను, సూచనలను సలహాలను,ఇబ్బందులను సదస్సులో ప్రస్తావించారు. వచ్చే సదస్సులో భూముల రీసర్వే విషయమే చర్చించడానికి దానికి సంబంధించి రెవెన్యూ స్టాఫ్ ని ఆహ్వానించి ఓ పరిష్కారం సూచించడానికి నిర్ణయించా రు. సదస్సులో రైతులు ప్రస్తావించిన సమస్యలపై తులసి బాబు మాట్లాడుతూ వచ్చే సదస్సుకు సంబంధిత అధికారులను ఆహ్వానించి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేద్దామని ఈ సమస్యలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కి వివరించి ఆయన సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు కి తెలియజేసి రైతుల సమస్యలను పరిష్కారించే దిశగా కృషి చేస్తానని తెలిపారు .ఈ సదస్సులో లోతుగడ్డ తాతబాబు,పొగిరి అర్జున్, బోర శ్రీరాములు, పడాల వెంకట క్రిష్ణ,జి మన్మధ రావు వందల మంది రైతులు పాల్గొన్నారు.

## కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నుండి కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయమునకు ఇరుముడితో స్వాముల పాదయాత్ర






**గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం లో శ్రీ నారాయణ మాల ధరించి స్వాములు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారికి ఆలయ అర్చకలచే ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు మాలదారులకు ఇరుముడి కట్టి కసాపురం
శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నుండి కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు దాదాపుగా 20 మంది ఇరుముడి కట్టిన స్వాములు పాదయాత్ర శనివారం ఆలయ ధర్మకర్త తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు జండా ఊపి పాదయాత్రను ప్రారంభించడం జరిగినది. అనంతరం ఆలయ ధర్మకర్త తలారి పరశురాముడు మాట్లాడుతూ శనివారం ఖాద్రి నరసింహస్వామి ఇరుముడి కట్టి ఈ ఆలయం నుండి కదిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు పాదయాత్ర చేస్తున్న స్వాములకు ఆ స్వామి అమ్మవారి కృప కటాక్షాలతో వీరియాత్ర దిగ్విజయం కావాలని ఆ దేవుని ప్రార్థిస్తూ అలాగే ఈసంవత్సరంలో శ్రీ నారాయణ మాల దీక్షను వేసుకోవటానికి ప్రజలకు భక్తులకు అవకాశం కల్పించడం జరుగుతుందని కావున శ్రీ నారాయణ మాల దీక్షలు ద్వారా అందరూ కర్ణాటక మరియు రాష్ట్ర జిల్లా పట్టణ పల్లె భక్తులందరూ సద్వినియోగం చేసుకోవలె నని ముక్కోటి వైకుంఠ ఏకాదశి రోజున 41 రోజుల మండలం పూర్తి అయ్యేలాగా ఉంటుందని అన్నారు. వివరముల కొరకు ఆలయ కాంట్రాక్ట్ నెంబర్ 7995235239 సంప్రదించా లని కోరుచున్నాము, చిన్నస్వామి మాట్లాడుతూ మాది నాగసముద్రం కదరప్పకొండ ఆలయ అర్చకునిగా చేస్తున్నానని శనివారం కసాపురం నుండి కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం మనకు 20 మంది స్వాములు ఇరుముడి ధరించి పాదయాత్ర చేయడం ముఖ్య ఉద్దేశం దేశానికి రాష్ట్రము జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో పాడిపంటలతో రైతులు అందరూ బాగుండాలని ఆ లక్ష్మీనారాయణ స్వామి లక్ష్మి నరసింహ స్వామి కృపా కటాక్షాలు సకల కోటి జీవరాసలన్నిటికీ శాంతి కలగాలని దేవదేవుని ఆశీస్సులతో ఇంతటి మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టామని అన్నారు ఎందుకు మాకు సహకరించిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ వ్యవస్థాప కులకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ ఆలయంలో శ్రీ నారాయణ స్వామి మాలలు దీక్షలు పెద్ద ఎత్తున జరగతాయని అన్నారు.వెంకటేష్ మాట్లాడుతూ మాది
కడమకుంట్ల మం"రాళ్ల కుండ్ల ఇక్కడ దేవస్థానం వారు ఇరుముడి కార్యక్రమం చాలా బాగా జరిగిందని ఆనందంగా మాకు సంతోషంగా ఉందని అన్నారు జరిగే రోజుల్లో అద్భుతమైన క్షేత్రం అవుతుందని అన్నారు.
రామాంజనేయులు గుంటకల్ భాగ్యనగర్ స్వామి మాట్లాడుతూ ఈ ఆలయ ప్రశాంతతకు ఆధ్యాత్మికతకు నిలయం అని అన్నారు. నరసింహులు లింగస్వామి మద్దిలేటి స్వామి శంకర స్వామి వీరి కుటుంబ సభ్యులు స్నేహితులు సన్నిహితులు ఇంజనీర్ రవి కుమార్ ఇంజనీర్ తలారి రాజశేఖర్ పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం








గ్రామాలు ,పట్టణాల పరిశుభ్రత పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** పరిసరాల పరిశు భ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో ఎమ్మెల్యే స్వయంగా రోడ్ల వెంబడి ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను , ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి ప్రధాన మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆంధ్ర రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతుందని తెలిపారు.గ్రామాలు, పట్టణాల పరిశుభ్రత కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. చెత్త నిర్వహణ కార్యక్రమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. గత సైకో వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను విధించిందని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెత్త పను రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు పట్టణాలు టాప్ టెన్ స్వచ్ఛ పట్టణాల్లో ప్లేస్ సంపాదించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తమ్మినేని గీత మొదలవలస రమేష్ మరియు ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ సంపత్ రావు మురళి మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి హామీ వేతన దారుల బకాయిలు వెంటనే చెల్లించాలి ..

తూర్పు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ డిమాండ్ .



**పాతపట్నం ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయంలో శనివారం నాడు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం వేతనదారులకు సుమారు 80కోట్ల రూపాయలు కొన్ని నెలలుగా వేతనాలు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని దీంతో ఉపాధి హామీ వేతన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తమ ఖాతాల్లోకి డబ్బులు ఎప్పుడు జమవుతాయా అని ఆశగా ఎదురుచూస్తున్నారని గత ప్రభుత్వంలో రైతులను రైతు కూలీలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో నేరేగ పథకం ద్వారా ఉపాధి హామీ వేతన దారులను పని దినాలు కల్పించడమే గాక వారికి వారం కొచ్చేసరికి పేమెంట్లు ఇచ్చేవారని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం నిధులు దారి మళ్లించి గ్రామీణ రోడ్లు వేస్తున్నారని ఉపాధి హామీ వేతనదారుల బతుకులపై పగ తీర్చుకోవడం ఎంతవరకు సమంజసమని అలాగే ఉపాధి హామీ పనులు పూర్తి చేసినా వేతనాలు ఇవ్వకపోవడం ఏంటని ఈ జిల్లా నుండి కేంద్ర మంత్రిగా రాష్ట్ర మంత్రిగా ఉన్న నాయకులు తక్షణమే చొరవ చూపించి ఉపాధి హామీ వేతనదారుల బకాయిలు వెళ్లించే విధంగా నిధులు మంజూరు చేయాలని వైఎస్ఆర్సిపి తూర్పు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సర్పంచులు ధర్మాన్ కుమార్ రెడ్డి, గణపతి ప్రధానో, ఉప సర్పంచ్ పోతల శ్రీనివాస రావు, వైఎస్ఆర్సిపి నాయకులు పాడి అప్పారావు,పడాల రంజిత్, టంకాల డిల్లేశ్వరరావు,వై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార మాసోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్..

పౌష్టికాహారం తీసుకుంటే బాల,బాలికలు ఆరోగ్యంగా ఉంటారు...ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..





**పాతపట్నం ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గ కేంద్రం పంచాయతీ కార్యాలయం లో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాతపట్నం, కి సంబంధించిన అంగన్వాడీ కేంద్రాల గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేసి,సీమంతాలు నిర్వహించారు.కార్యకర్తలు ఇంటి వద్ద తయారు చేసి తీసుకొవచ్చిన వివిధ పిండి వంటకాల స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించి వాటి రుచులను చూశారు. అనంతరం వాటిని గర్భిణులకు,బాలింతలకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందజేస్తే పుట్టిన పిల్లలకు అంగవైకల్యం సంక్రమించందన్నారు.అలాగే గర్భిణీలు ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో ఉంటే తన వంతు సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.సిడిపిఒ విమలారాణి ,అంగన్వాడీ కార్యకర్తలు,గర్భిణీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ స్కాం కుంభకోణం దోషులను వెంటనే అరెస్టు చెయ్యాలి..



**శ్రీకాకుళం ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్** శ్రీకాకుళంజిల్లా కేంద్రం లో ఇందిరా విజ్ఞాన్ భవన్ దగ్గర నేషనల్ హెరాల్డ్ స్కాం కుంభకోణం వ్యతిరేకరిస్తూ ధర్నా కార్యక్రమం భారతీయ జనతా పార్టీ యువమోర్చ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువమోర్చ జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, యువ మోర్చా నాయకులు,బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తో పాటు బీజేపీ రాష్ట్రనాయకులు, ,జిల్లా నాయకులు, అన్ని మోర్చాలా నాయకులు, మండల అధ్యక్షులు,కార్యకర్తలు అందరు ఈ కార్యక్రమం లో పాల్గొని ధర్నాని విజయవంతం చేసారు..

# ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబు

**ఎస్సీ వర్గీకరణతో ఉప కులాలకు మేలు**

**గుమ్మనూరు నారాయణస్వామిని సన్మానించిన టిడిపి ఎస్సీ సెల్ నాయకులు**



గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చారని, ఎస్సీ వర్గీకరణతో ఎస్సీ లోని ఉప కులాలకు మేలు జరుగుతుం దని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు జింకల జగన్నాథ్,చికెన్ జగన్, నగరడోన రవి కుమార్, కరెంట్ విజయ్,వన్నూరప్ప పుల్లగుట్టపల్లి,సాలప్ప, ఏల్లప్ప,నగేష్, ప్రభాకర్, విద్యారాణి,అంజలి దేవి, వినోద్,అశోక్,బ్రహ్మ అన్నారు. మన రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు పరచడం పై వారు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు టిడిపి గుంతకల్లు మండలం ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామిని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కలిసి ఆయనకు శాలువాలు పూలదండలు వేసి ఘనంగా సన్మానించి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల కు విద్య,ఉద్యోగాల లో సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎస్సీ వర్గీకరణ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. దశాబ్దాల కలగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సహకారం చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు, గుమ్మనూరు నారాయణ స్వామి కి రుణపడి ఉంటామన్నారు.గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణకు ఆమోదిం చారని,ప్రస్తుతం అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడం ఎస్సీలపై ఆయనకు ఉన్న చిత్త శుద్ధి నిదర్శనమని తెలిపారు.విద్యా ఉద్యోగాలు ఇప్పటివరకు పొందని ఉప కులాలకు సమాన అవకాశా లు లభిస్తాయని,ఎన్నికల్లో ఇచ్చిన హామీని మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం చేయడంతో పాటు జవాబుదారిగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు.

## విధులకు డుమ్మా కొట్టిన ఉద్యోగులపై కలెక్టర్ కు ఫిర్యాదు

**సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ ఆర్. రామాంజినమ్మ**





తుగ్గలి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి మండలం పరిధిలోని శభాష్ పురం గ్రామ సచివాలయంలో విధులకు డుమ్మా కొట్టిన ఉద్యోగులపై చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ ఆర్ రామాంజనమ్మ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శభాష్ పురం సచివాలయాన్ని ఎంపీపీ ఆర్. రామాంజనేయమ్మ తనిఖీ చేశారు .అయితే పలువురు సచివాలయ ఉద్యోగులు జి. లక్ష్మి (వి ఆర్ ఓ) శివ నాయక్ (డిజిటల్ అసిస్టెంట్), రాజ్ పవన్ కుమార్ ( వెల్ఫేర్ అసిస్టెంట్) వర్షిని (మహిళా పోలీస్) లు ఎలాంటి సెలవు పెట్టకుండా విధులకు డుమ్మా కొట్టడంతో వారిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించవలసిన అధికారులు విధులకు హాజరు కాకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఈ విషయంపై మండల స్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అందువల్ల ఈ విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్లను కలిసి వారిపై చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ ఆర్. రామాంజనేయ తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు గ్రామసభ జరపకుండా సచివాలయానికి తాళాలు కూడా వేసినట్లు ఎంపీపీ ఆర్. రామాంజనమ్మ తెలిపారు

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఈ వ్యర్థాలపై స్పెషల్ డ్రైవ్



తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడిమండలం,ఏప్రిల్19, ప్రజా జ్యోతి న్యూస్ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా తాడిపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నామా. శ్రీనివాస్ అధ్యక్షతన ఈ వేస్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రజలు తమ ఇళ్లలో ఉండే పనికిరాని టీవీలు, కంప్యూటర్లు, పాత ఏసీలు, మొదలైనవి ఇళ్లల్లోఉంచకుండా ఈ వేస్ట్ సేకరణ సేకరించే సిబ్బందికి వాటిని ఇవ్వాలని అవి ఇళ్లల్లో ఉంచుకుంటే వాటి కారణంగా వచ్చే అనారోగ్య సమస్యలను ప్రజలకు వివరించడం జరిగినది ఈ వ్యర్ధాల కారణంగా వాయు కాలుష్యం నేలసారము క్షీణిస్తుందని వాటిని సేకరించి రీసైక్లింగ్ చేసే పద్ధతి గురించిప్రజలకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సిద్దన రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బి.బిమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,పాఠశాల టీచర్లు,డ్వాక్రా సిబ్బంది సభ్యులు,అంగన్వాడీ టీచర్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఈ వేస్ట్ సేకరణ, ర్యాలీ, మానవహారం వంటి కార్యక్రమాలు చేపట్టారు

## స్వర్ణాంధ్ర - 2047 సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి నడవాలి..




**ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, రీసైక్లింగ్ ద్వారా సర్క్యులర్ ఎకానమీలో వృద్ధి సాధ్యం..**

**ఈ-వేస్ట్ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు..**



పాతపట్నం ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈరోజు పాతపట్నం నియోజకవర్గ కేంద్రం లో గ్రామపంచాయతీ ఆవరణలో "ఈ-వేస్ట్" స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా శాసన సభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నామని, ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని అన్నారు.ఈ-వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా వ్యర్థాల నిర్వహణ, ముఖ్యంగా పాడి మరియు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సవాళ్లను పరిష్కరించడం మరియు సరైన వ్యర్థాలను పారవేయడం మరియు రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ వ్యర్థాల సేకరణ గురించి అవగాహన కల్పిస్తూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో కూడిన వస్తువులతో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు..

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావుతోనే మా ప్రయాణం..





పాతపట్నం ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్. వైసీపీ వీడి టిడిపిలో చేరిన సీది సర్పంచ్ తో పాటు 100 కుటుంబాలు. రెడ్డి శాంతి నియోజకవర్గ ధోరణి, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేస్తున్న అభివృద్ధిని చూసి టీడీపీలో చేరామన్న వైసీపీ నాయకులు. పాతపట్నం మండలం,సీది గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోను గిరి తోపాటు సుమారు 100 కుటుంబాలకు పైగా ఈరోజు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో వైసీపీ ని వీడి టిడిపిలో చేరడం జరిగింది,రెడ్డి శాంతి నియోజకవర్గ ధోరణితో విసిగి పోయామని, స్థానికులు,సేవా తత్పరులైన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గం కు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు పార్టీలో చేరిన వారిని పార్టీ ఖండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు..

## పంచాయతీ పాలక సభ్యులను అభినందించిన క్రైస్తవ సంఘ పెద్దలు



తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్19, ప్రజాజ్యోతి న్యూస్ ఈస్టర్ పండుగ దృష్ట్యా క్రైస్తవ స్మశాన వాటికను శుభ్రం చేయించిన గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు ఆదివారం ఈస్టర్ పండుగ పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకుని క్రైస్తవులు వారి వారి పితరులకు సంబంధించిన సమాధుల వద్దకు తెల్లవారు జామున వచ్చే క్రైస్తవ సహోదరి సహోదరులకు ఎటువంటి అసౌకర్యం వారికి కలగకుండా భక్తి శ్రద్ధలతో వారు ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా స్మశాన వాటికలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, పొదలు తుప్పలు,వ్యర్థమైన చెట్లను తొలగించి, శుభ్రం గా వాటిని పూర్తిగా దగ్ధం చెయ్యడం జరిగింది. ప్రతి సంవత్సరం%శ్% ఈస్టర్ రోజున క్రైస్తవులను దృష్టిలో పెట్టుకుని క్రైస్తవ స్మశాన వాటికపై దృష్టి సారిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, సర్పంచ్ గండి రాంబాబు ఎంపీటీసీ గుంటూ చిన్నబ్బాయి,ఉప సర్పంచ్ శేషు మరియు పంచాయతీ సిబ్బందిని ఆయా క్రైస్తవ సంఘాల పెద్దలు వారి సేవలను అభినందించారు

## నేషనల్ హెరాల్డ్ స్కామ్ దోషులను వెంటనే శిక్షించాలి

**బిజెపి ఇన్చార్జ్ డాక్టర్ శరత్ కుమార్.**




బిజెపి పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బూరి నరేంద్ర చక్రవర్తి, బిజెపి జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి న్యూస్.. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ పిలుపు మేరకు భారతీయ జనతా యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరి నరేంద్ర చక్రవర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ %c% రాహుల్ గాంధీల విూనేషనల్ హెరాల్డ్ కుంభకోణానికి వ్యతిరేకంగా శనివారం నాడు ఉదయం 10 గంటలకు శ్రీకాకుళంలోని ఇందిరా విజ్ఞాన భవన్, ఎల్ఐసి కాలనీ, మిల్ జంక్షన్ వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో

## శ్రీ వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఎంబిఏ మరియు ఎంసిఏ పి. జి. కళాశాల నందు ఘనంగా ఫేర్వెల్ డే





గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): శనివారం స్థానిక శ్రీ వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఎంబిఏ మరియు ఎంసిఏ పి. జి. కళాశాల నందు జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ డే నీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఫౌండర్ డా.మంజునాథ మాట్లాడుతూ ఈరోజున కార్పొరేట్ స్థాయి లో ఉద్యోగ అవకాశాలు పి. జి.విద్యార్థులకు ఉన్నాయని వాటిని చక్కగా వినియోగించుకుని భవిష్యత్ లో మంచి స్థాయి కి ఎదగాలని విద్యార్థుల తెలియజేశారు.అలాగే విశిష్ట అతిథిగా పాల్గొన్న మల్లికార్జున రెడ్డి యువతకు చేసిన చక్కటి సందేశాత్మక ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమం లో కాలేజీ కరస్పాండెంట్ ఓంకారప్ప, ట్రెజరర్ గురురాజ్,కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎట్ల హనుమాన్ ప్రసాద్, డిపార్ట్మెంట్ విభాగాది పతులు,టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా మొదటి మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి.

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో రెండు రోజుల స్ఫూర్తి సంఘము సమావేశ ప్రారంభోత్సవం







**ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృత ప్రచారం కోసం అంకితమైన సంస్కృత భారతి సంస్థ మరియు రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి సంయుక్తంగా నిర్వహిస్తున్న స్ఫూర్తి సంగమం అనే కార్యక్రమం విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియం నందు శనివారం ఘనంగా ప్రారంభమైంది. సామాన్య ప్రజల వరకు సరళమైన పద్ధతిలో సంస్కృత భాషను చేరవేయడానికి ప్రయత్నం చేసిన వందలాది సంస్కృత భాషా ప్రచారకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశం నలుమూలల నుండి ఈ కార్యక్రమానికి సంస్కృత ప్రచార కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు విచ్చేసి, విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి, సంస్కృత భారతి అఖిల భారతీయ అధ్యక్షులు, ప్రతినిధులతో కలిసి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ – " ఎంతో ప్రాధాన్యం కలిగిన సంస్కృత భాషను సమాజంలోని అన్నివర్గాల వారికి అందించే ప్రయత్నం చేస్తున్న సంస్కృత భారతి కార్యకర్తలను అభినందిస్తున్నాను. సంస్కృత భాష సమృద్ధ భాష. భారతదేశానికి గర్వ కారణం. ఈ ప్రాచీన భాషను ఈ ఆధునిక కాలంలో అందరికీ అందుబాటులో తెచ్చే ప్రయత్నం చాలా అవసరం" అని చెప్పారు. అనంతరం సంస్కృత భారతి అఖిల భారతీయ అధ్యక్షులు ప్రొ. గోపబంధు మిశ్రా మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి ఒక్కరికి సంస్కృతాన్ని చేర్చాలి అనే సదుద్దేశంతో సంస్కృత భారతి పనిచేస్తుందని తెలియజేశారు. అనంతరం సంస్కృత భారతీయ అఖిల భారతీయ ప్రధాన కార్యదర్శి .సత్యనారాయణ బట్టు మాట్లాడుతూ సంస్కృత భారతి దేశంలో ఉన్న ప్రతి ప్రాంతానికి వెళ్లి సంస్కృతాన్ని ప్రచార ప్రసారం చేస్తుందని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమ అధ్యక్షులు విశ్వవిద్యాలయం వీ.సి ఆచార్య జి ఎస్. ఆర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా సంస్కృత భాషను ప్రతి ఒక్కరికి అందించడం కొరకు పదోతరగతి తర్వాత అనేక పాఠ్యక్రమాలను సంస్కృతంతో పాటు ఆధునిక పాఠ్యవిషయాలను కూడా మేలవించి ఎన్.ఇ.పి 2020 ఆధారంగా విశ్వవిద్యాలయం ద్వారా అధ్యాపనం చేస్తున్నామని, విద్యార్థులు మరింత సంఖ్యలో సంస్కృతం చదవడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్కృత భారతి ప్రతి గ్రామంలో ప్రతి ప్రాంతంలో కూడా ప్రచారం చేస్తూ సంస్కృతం ఎందువల్ల చదవాలి అనేటువంటి అవసరాన్ని నొక్కి వక్కాణించి చెప్తుందని తెలియజేశారు విచ్చేసినటువంటి సంస్కృత భారతి అఖిల భారత అధ్యక్షులు ఆచార్య గోప బంధుమిశ్ర , అఖిల భారత ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ భట్టు ఆయన అభినందించారు. ఈ రెండు రోజుల కార్యక్రమం రేపటితో ముగుస్తుంది. విశ్వవిద్యాలయం తరుపున ఈ యొక్క కార్యక్రమం అంతటి కోఆర్డినేటర్గా అనువాద విభాగ అధ్యాపకులు డా.ఎం.జి.నందన్ రావు ఎడ్యుకేషన్ విభాగ అధ్యాపకులు డా.ఎస్.ఎల్ సీతారాం శర్మ అన్ని విషయాలను చక్కగా కోఆర్డినేట్ చేసుకుంటూ దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.

# పేదల ఇల్లు అక్రమంగా కూల్చడం దారుణం. సిపిఎం



**పోదూరు /ఆచంట, ఏప్రిల్19,ప్రజాజ్యోతి న్యూస్.** పాలకోడేరు పంచాయతీ పరిధి రాజు కాలువ గట్టు వద్ద నివసిస్తున్న పేదల ఇల్లు అన్యాయంగా అక్రమంగా తొలగించడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతగోపాలన్ అన్నారు. ఆచంట శుక్రవారం మార్కెట్లో శనివారం నిరసనలు తెలిపి ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు పేదల ఇల్లు అక్రమంగా తొలగించేందుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాగోపాలన్ మాట్లాడుతూ రఘురామ కృష్ణంరాజులాంటి దుర్మార్గాలను తీవ్రంగా ఖండించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అత్యంత దుర్మార్గంగా క్రూరత్వంగా పేదల ఇల్లను జెసిబిలుతో తొలగించే ప్రయత్నం చేయడం అత్యంత దారుణమైన సంఘటన అని అన్నారు. అడ్డుకున్న మహిళలను కూడా చూడకుండా లాటీలతో కొట్టడం, కనీసం హాస్పిటల్కు తీసుకెళ్లకుండా పోలీస్ స్టేషన్లో బంధించడం దుర్మార్గపు చర్య అన్నారు. ఇటువంటి దుర్మార్గాలను ప్రజలంతా తీవ్రంగా ఖండించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సూర్నేడి వెంకటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు తలుపురి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, బండి రంగారావు, మన్నె బ్రహ్మయ్య, చదలవాడ చంటిబాబు, బాలాజీ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం మైనార్టీస్ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ



**గుంతకల్లు ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ , పార్లమెంట్లో తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్లిం మైనారిటీస్ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఈద్గా మసీదు నుండి ధర్మవరం గేట్, మండి బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు,గాంధీ చౌక్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి మద్దతుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మరియు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ భూపాల్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు మాజీ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి,సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామి దాస్ మాదిగ, సిపిఎం డివిజన్ నాయకులు భజంత్రీ శ్రీనివాసులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, మండల సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు ఇన్చార్జి ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించు కోవాలని, ముస్లిం మైనార్టీ ఆస్తులను కాపాడాలని, మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని పరిశీలించా లని,ఆమోదించి న బిల్లును రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడమైనది. ప్రజలకు కూడు గూడు అందించలేని, ప్రభుత్వాలు ఇలాంటి చట్టాల పై ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం లో విఫలమవుతున్నాయని, ప్రజల మనోభావాలను ముస్లిం మనోభావాలను దెబ్బతీసే విధంగా చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని, వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రజలకు సుపరిపాలన అందించాలని,వెంటనే వక్ఫ్ బోర్డు బిల్లును రద్దుచేసి, రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిపాలనందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ బాసిత్, సిబిఐ నాయకులు మహ్మద్ రఫీ నూర్ నిజామీ ఫ్లయింగ్ మాబు అన్సర్ యూసుఫ్ జెసి కన్వీనర్ సద్దాం సిపిఎం పార్టీనాయకులు మారుతి ప్రసాద్,వైసిపి మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి,వైస్ చైర్మన్ మైమున్నీ, కాంగ్రెస్ నాయకులు యూసుఫ్,భాష ముస్లిం నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు

సర్పంచ్ మణింద్ర , ఎంపీటీసీ శ్రీనివాసులు




**ప్రజా జ్యోతి తుగ్గిలి** తుగ్గలి మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలోస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతి నెల మూడవ శనివారం జరుగు కార్యక్రమంలో ఈ వ్యర్థాల నిర్వహణ గురించి పంచాయతీ కార్యదర్శి పులి రాజు వివరిస్తూ స్కూల్ నందు విద్యార్థులకు ఈ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వదలడం ద్వారా జరిగే కాలుష్యం గురించి వివరిస్తూ తరువాత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మణింద్ర , టీడీపీ మండల అధ్యక్షుడు తిరిపాల్ నాయుడు ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు మరియు ఇంజినీరింగ్ అసిస్టెంట్ సుమన్ , వీఆర్వో రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఉచిత మార్చురీ అంబులెన్స్ సేవలు ప్రశంసనీయం: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




**ఏప్రిల్ 19,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** మాజీ ఉపరాష్ట్రపతి, స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ముప్పవరపు వెంకయ్య నాయుడుని ఎడిఫై స్కూల్స్ డైరెక్టర్ ప్రణీత్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రణీత్ పెనుమాడు మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపద్యంలో ఎడిఫై స్కూల్స్ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా ప్రణీత్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి అభినందించారు.అలాగే నిరు పేదలకు ఉచితంగా అందిస్తున్న మార్చురీ అంబులెన్స్ సేవలు ప్రశంసనీయమని అభివర్ణించారు. ప్రణీత్ ఫౌండేషన్ వారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రోత్సహించారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ప్రధాన ఉపాద్యాయులు వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మజ్జిలపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు వావిలపల్లి వెంకట సత్యన్నారాయణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే దయగా పొందూరు మండలం మజ్జిల పేట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రుల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క విద్యార్థి చదువుకి దూరం కాకూడదనే తమ ప్రధాన ఉద్దేశ్యమని ,సరైన విద్య అందినప్పుడే విద్యార్థుల భవిష్యత్ మారుతుందన్నారు. ప్రవేట్ పాఠశాలల్లో వేల రూపాయల్లో ఫీజులు చెల్లించకుండ ప్రతీ ఒక్క తల్లిదండ్రులు ఆలోచించి విద్యార్థులకు ఉన్నత మైన విద్య అందేలా చూడాలని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మెన్ కూన ప్రసాద్ రావు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఎద్దులదొడ్డి జెడ్పి హెచ్ హై స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

వెల్ఫేర్ అసిస్టెంట్ పులిశేఖర్




**ప్రజా జ్యోతి తుగ్గలి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈరోజు %జు%- వేస్ట్ కార్యక్రమం గురించి ఎద్దులదొడ్డి జెడ్పి హెచ్ హై స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్లాస్టిక్ మానేజ్మెంట్ %వ-ఘ్రవ% మానేజ్మెంట్ గురించి పంచాయతీ సెక్రటరీ గీత వివరించడం జరిగింది.వాట్సాప్ %స్త్రశీజవతీఅవఅఎవ% లో భాగంగా మన మిత్ర వాట్సాప్ చాట్ బాట్ గురించి వెల్ఫేర్ అసిస్టెంట్ పులిశేఖర్ వివరించడం జరిగింది. అదే విధంగా సర్పంచ్ రాముల విజయ్ మాట్లాడుతూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడం లో మరియు ఆదర్శ గ్రామంగా మార్చడం లో గ్రామం లోని ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో %గ్రానూ% స్కూల్ ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది మరియు విద్యార్థులు పాలుకొనడం జరిగింది.

## ప్రమోషన్ ఛానల్‌తో పాటుగా సీనియర్ అసిస్టెంట్ బేసిక్ పే ఇవ్వాలని,

**కర్నూలు జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ,పులి శేఖర్.**



**ప్రజా జ్యోతి తుగ్గలి** శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్స్ కి ప్రమోషన్ ఛానల్ మీద గౌరవ ముఖ్యమంత్రి గారికి దృష్టి కి తీసుకొని వెళ్లి మాకు ప్రమోషన్ ఛానల్ తో పాటుగా సీనియర్ అసిస్టెంట్ బేసిక్ పే ఇవ్వాలని, రాష్ట్రం లోని వెల్ఫేర్ అసిస్టెంట్స్ సమస్యలు పరిష్కరించాలని పత్తికొండ శాసనసభ్యులు కి రిఫ్రిజరేటెడ్ ఈ ఇవ్వడం జరిగింది. పత్తికొండ శాసనసభ్యులు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది.అదే విధంగా వెల్ఫేర్ అసిస్టెంట్స్ లో బీటెక్,ఎంటెక్, పీజీ, తదితర క్వాలిఫికేషన్ ఉన్నప్పటికీ క్వాలిఫికేషన్ కి తగ్గట్టు జాబ్ చార్ట్, ప్రమోషన్ ఛానల్, బేసిక్ పే విషయం లో చాలా అన్యాయం జరిగింది మరియు జరుగుతూనే ఉంది. ఈ విషయం లో ప్రభుత్వం మాకు న్యాయం చేయాలనీ కోరుచున్నాము.ఈ కార్యక్రమం లో పత్తికొండ వెల్ఫేర్ అసిస్టెంట్స్ శివాజీ, రమణ నాయక్, జయరాం మరియు పులికొండ వెల్ఫేర్ అసిస్టెంట్ రవి పాలలుకొనడం జరిగింది.

## వరి ఎదలో పీఎండ్స్ కిట్ పోషకాలు పట్టు







**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడం మండలం సంతవురిటి గ్రామం లో రైతు సేవ కేంద్రంలో ఎన్.ఆఫ్. ఏ ఐ.సి.టి శివ కృష్ణ, ఏపిఎం రామకృష్ణ నాయుడు సమక్షంలో సంతఉరిటి, దవలపేట గ్రామం లో వున్నా రైతులకు వరి ఎద లో మెలుకువలపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా పి.ఎం.డి.ఎస్ కిట్స్ 200 ఎకరాలు కు తయారు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక ఎకరానికి పెసలు 500 గ్రాములు, మినుములు 500 గ్రాములు, ఉలవలు 500 గ్రాములు, నువ్వులు 500 గ్రాములు,గోంగూర100గ్రాములు, తోటకూర 100గ్రాములు మొత్తం 2.200 గ్రాములు విత్తనాలు ను వరి విత్తనాలు తో పాటు కలిపి వేసుకోవాలన్నారు. ఈ విధంగా వేసుకోవడం వలన వరిలో కలుపు ను నివారించవచ్చునని తెలిపారు. వీటితో పాటు అదనంగా ఆకుకూరల నుండి ఆదాయాన్ని తీసుకువచ్చునన్నారు. ముఖ్యంగా మొక్కకు కావలసిన పోషకాలు ను అందించవచ్చుని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కంబపు కృష్ణ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సువ్వాడ సంతోష్ కుమారి, డిజిటల్ కార్యకర్తలు రాంబాబు, శివ, ప్రకృతి వ్యవసాయ గ్రామ కార్యకర్తలు ప్రమీల, హిమబిందు, రాజారావు జగదీష్ , రైతులు, మహిళ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్"..



**బాపట్ల, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల తో శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లు, పోలీస్ కార్యాలయాల్లో "స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు. దీనిలో భాగంగా స్టేషన్లు,కార్యాలయాలను శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన సూచనలతో జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను, ఎస్పీ క్యాంప్ కార్యాలయాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఆర్ డిఎస్పి విజయ సారథి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే రవికుమార్ కు వినతి పత్రం అందించిన నియోజకవర్గ సంక్షేమ విద్యా సహాయక ఉద్యోగస్తులు



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస శాసనసభ్యులు,రాష్ట్ర పియుసి చైర్మన్ రవికుమార్ కు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ప్రమోషన్ ఛానల్ కోరుతూ ఆమదాలవలస నియోజకవర్గ సంక్షేమ విద్యా సహాయక ఉద్యోగస్తులు ఎమ్మెల్యే రవికుమార్ కి వినతి పత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే రవికుమార్ సానుకూలంగా స్పందించి చీఫ్ సెక్రటరీకి , ప్రభుత్వానికి మెయిల్ ద్వారా విషయాన్ని తెలియజేశారు. దీంతో తమ సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన రవికుమార్ కు ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

# జనసేన చలివేంద్రం ప్రారంభంలో పేడాడ






**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండల కేంద్రంలో జనసేన పార్టీ తరఫున ప్రజల దాహార్తిని తీర్చేందుకు పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో గిడుగు రామ్మూర్తి స్ఫూర్తితో జనసేన మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరై , చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన వేసవి దృష్ట్యా ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి ఇటువంటి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల సరుబుజ్జిలి మండలం జనసేన నాయకులకు అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ మాట్లాడుతూ ముందుగా ఈ చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన మండలంలోని జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. చలివేంద్రం ద్వారా నిత్యం ప్రజలకు నాణ్యమైన మజ్జిగ , మినరల్ వాటర్ సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కీర్తి సుశీల, తులగాపు ధనుంజయ్, పేడాడ రమణ, మిన్నారావు, బాల మురళీ, తోట అప్పలరాజు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# రామాపురం బీచ్ గొప్ప పర్యాటక ప్రాంతంగా బాసిల్లుతుంది..

**బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల..**



**బాపట్ల, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** రామాపురం బీచ్ రాబోయే రోజుల్లో గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంద ని రాష్ట్ర ఇంటర్మీడియ ట్ బోర్డు కమిషనర్ మరియు బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు. శనివారం వేటపాలెం మండలం రామపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామాపురం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలలో కృతిక శుక్ల, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, చీరాల శాసన సభ్యులు ఎం.ఎం కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ చీరాల ప్రాంతంలోని బీచ్ లు రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల కు ధీటుగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. పర్యాటకుల సౌకర్యం కోసం రహ దారులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసు కుందన్నారు. పర్యాటకులు సముద్ర స్నానాలు వెళ్ళినప్పుడు ప్రమాదాలు జరగ కుండా రిసార్ట్స్ యజమానులు వారికి అవసరమైన సూచనలు ఇవ్వాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటిలోని చెత్తను మూడు రకాలుగా విభజించి వాటిని డిస్పోజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో వాడే చెత్తను 3 రకాలుగా విభజించి తడిచెత్త, పొడిచెత్త ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాలను విభజించి గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు. బీచ్ ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు సముద్రంలోకి వెళ్లే ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల పై రిసార్ట్స్ యాజమాన్యం చెప్పాలని ఆయన అన్నారు. బీచ్ ప్రాంతాలలో ప్రమాదాలు జరిగే చోట తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పర్యాటకు తెలిసే విధంగా నోటీస్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పర్యాటకు లు సముద్రంలో లోతుకు వెళ్లకుండా ఫ్లాగ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం 98 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. రామాపురం బీచ్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని ఆయన సందర్భంగా చెప్పారు. రామాపురం బీచ్ లో పర్యాటకులకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రామాపురం బీచ్ ప్రాంతంలో విరివిగా మొక్కలు పెంచాలని రిసార్ట్స్ యాజమాన్యం సహకరించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. సముద్రం ఒడ్డున ఉన్న చెట్లను తొలగిస్తే ఊరుకోమని ఆయన చెప్పారు. సముద్రం ఒడ్డున సహజంగా ఉన్న చెట్లను ఎవరు తొలగించవద్దని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పర్యాటకులు దేవుళ్ళుగా భావించి సేవలు అందిస్తే రిసార్ట్స్ లు ఎంతో అభివృద్ధి చెందు తాయని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. చీరాల నియోజకవర్గంలో బీచ్ లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా రామాపురం బీచ్ ప్రాంతంలో అధికారులు ప్రజాప్రతినిధులు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అధికారులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ కార్మికులతో చేయించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జన్నేమ్మ, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి , చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తుగ్గలి నాగేంద్ర దంపతులు.

**మాజీ శాలివాహన పేరడేసన్ చైర్మన్ , టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,తుగ్గలి నాగేంద్ర మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టిన రోజంటే పార్టీ శ్రేణులకు పండుగ రోజు. సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఆయన మరెన్నో ఆనందకరమైన పుట్టినరోజులు జరుపుకోవాలని తుగ్గలి నాగేంద్ర దంపతులు అన్నారు . సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తెచ్చిన మహోన్నత నాయకుని అడుగుజాడల్లో మనందరం నడుద్దాం. మన అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తుగ్గలి నాగేంద్ర దంపతులు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిది

**జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిణి సుభాషిని..**



**బాపట్ల, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికాణి కె సుభాషిణి తెలిపారు. స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం పదిలమని చెప్పారు. కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజలలో బాధ్యతను పెంచడానికి స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపడుతుందన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఇందిరా, శివ, అంజమ్మ సుబ్బారావు దేవ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బలసలరేవు వంతెన భూ సేకరణకు గ్రామ సభ



**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస మండలము తొగారం గ్రామ పంచాయతీ పరిధి ఇసుకలపేట గ్రామము నందు బలసలరేవు వంతెన అప్రోచ్ రోడ్డు భూసేకరణ సంబంధించి రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ కొరకు రైతుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. వంతెన నిర్మాణం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీకాకుళం వారి కార్యాలయము నుండి ప్రత్యేక తహసీల్దార్ పి శ్రీనివాసరావు , ఆమదాలవలస తహసీల్దార్ ,సిబ్బంది పాల్గొన్నారు

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** వేసవి లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పొందూరు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పొందూరు మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ప్రారంభించారు. పాలిశెట్టి సూర్యం జ్ఞాపకార్థం వారి మనుమలు పి.వి ప్రసాద్ , వాణి చలివేంద్రం ద్వారా ప్రజలకు మజ్జిగ ,మినరల్ వాటర్ అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ , సభ్యులు పాల్గొన్నారు.

# బిజినెస్

# బంగారం అమ్మకాల్లో రెండో ముంబై..

## త్వరలోనే చైనాతో మంచి డీల్



అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనాతోనూ సానుకూల చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ట్రంప్ టారిఫ్ విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జెరోమ్ పావెల్‌ను పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నప్పటికీ తాను అనుకున్న విధంగా యుఎస్ ఫెడ్ వేగంగా రేట్లను తగ్గించడం లేదని గురువారం పేర్కొన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఎప్పుడో రేట్లు తగ్గించిందన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోత చేపట్టాలన్నారు. 2026 చివరి వరకు పావెల్ పదవీ కాలం ఉంది. ఆయనను 2017లో ట్రంప్ నియమించారు. తర్వాత 2022లో పావెల్ పదవీకాలాన్ని బైడెన్ నాలుగేళ్ల పాటు పొడగించారు. ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని జోరోమ్ పావెల్ ఇంతక్రితం రోజు అన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరికాకు తీవ్ర ముప్పేనని అన్నారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని పావెల్ అన్నారు. పావెల్ వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ట్రంప్ పరోక్షంగా తీవ్ర హెచ్చరికలు చేయడం గమనార్హం.

## వోక్స్‌వ్యాగన్ టిగువాన్ నయా ఎడిషన్ లాంచ్!



భారతదేశంలో బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లతో ప్రీమియం కార్ల అమ్మకాలు కూడా అధికంగా ఉంటాయి. పిండి కొద్దీ రొట్టె అనే చందాన సొమ్ము బట్టి కార్‌లోని ఫీచర్లు ఉంటాయి. ముఖ్యంగా ప్రీమయం కార్లు అంటే టక్కున గుర్తొచ్చే వోక్స్‌వ్యాగన్ తన టిగువాన్ కారులో ఆర్ లైన్ పేరుతో నయా ఎడిషన్ లాంచ్ చేసింది. ఈ కారు ఎలా ఉందో? టీవీ-9 ప్రతినిధి స్వయంగా రివ్యూ చేశారు. భారతదేశంలో ప్రీమియం కార్ల ప్రియులు వోక్స్‌వ్యాగన్‌కు సంబంధించిన టాప్-లైన్ ప్రీమియం ఎస్‌యూవీ వోక్స్‌వాగన్‌కు టిగువాన్ అప్‌డేట్ వెర్షన్ కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వోక్స్‌వ్యాగన్ కంపెనీ తన అప్‌డేటెడ్ వెర్షన్ వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను విడుదల చేసింది. రూ.49 లక్షల ప్రారంభ ధరతో రిలీజ్ చేసిన ఈ కారు దూరప్రయణాల్లో ఎలాంటి అనుభూతినిస్తుందనే విషయాన్ని ఓ ప్రత్యేక వీడియో ద్వారా చూద్దాం.. ఉదయపూర్ నుంచి జైపూర్ వరకు 400 కిలోమీటర్లకు పైగా ప్రయాణంలో టీవీ9 బృందం వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను ఎంచుకుంది. ఈ కారులోని క్లైమేట్ కంట్రోల్ ఫీచర్ 42-43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య కారు లోపల సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా కారులో ఉన్న ఏడీఎస్, మల్టీ డ్రైవ్ మోడ్ కారణంగా గంటకు 100 కి.మీ వేగంతో ఈజీగా దూసుకుపోవచ్చు. వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్ ఎస్‌యూవీ 2 లీటర్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 204 హెచ్‌పీ, 320 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మీరు కారు యాక్సిలరేటర్ నొక్కిన వెంటనే లీనియర్ పవర్ పొందిన వెంటనే పికప్ మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.



ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు... కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు% కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. 1960లో అప్పటి జనతా ప్రభుత్వం గోల్డ్ కంట్రోల్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం దేశంలో లైసెన్సు లేకుండా ఏ ఒక్కరూ బంగారు దుకాణాలు నిర్వహించకూడదు. రాయలసీమలోని కడపతో పాటు చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా బంగారు దుకాణాలు నిర్వహించుకునేవారు. వీరంతా లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసేవారు. కానీ ఒక్క ప్రొద్దుటూరులో మాత్రం అప్పట్లోనే లైసెన్సు కలిగిన దుకాణాలు ఉండేవి. దీంతో రాయలసీమలోని ఇతర ప్రాంత వ్యాపారులు ప్రొద్దుటూరుపై ఆధారపడేవారు. ఇక్కడి నుంచి బంగారు కొనుగోలు చేసి వారి ప్రాంతాల్లో విక్రయించేవారు. నాటి భారత ప్రభుత్వం బంగారాన్ని టెండర్ల ద్వారా విక్రయించేది. ఆ టెండర్లలో పాల్గొన్న ప్రొద్దుటూరు వర్తకులు 90 శాతం బంగారాన్ని దక్కించుకునేవారు. పెద్ద మొత్తంలో బంగారాన్ని దక్కించుకోవడంతో దేశమంతా ప్రొద్దుటూరు వైపు చూసింది. ఆ రోజు నుంచి రెండో ముంబైగా, పసిడిపురిగా ప్రొద్దుటూరును పిలుస్తారు. ప్రొద్దుటూరు బంగారు వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద పరిశ్రమగా వెలుగొందుతోంది. ఒకప్పుడు మెయిన్‌బజార్‌లో మాత్రమే దుకాణాలు ఉండగా ప్రస్తుతం 10 వీధులకు దుకాణాలు, వర్క్ షాపులు విస్తరించాయి. సుమారు 1600కు పైగా బంగారు విక్రయించే దుకాణాలు, 1500కు పైగా వర్క్ షాపులు ఉన్నాయి. 5వేల మంది స్వర్ణకారులు ఈ రంగంపై ఆధార పడి జీవిస్తున్నారు. ముంబై, బెంగళూరు, చెన్నై మహానగరాలకు దీటుగా ఇక్కడ పసిడి విక్రయాలు జరుగుతున్నాయి. కేవలం నాణ్యతను మాత్రమే నమ్ముకున్నారు ఇక్కడి వ్యాపారస్తులు. ప్రొద్దుటూరుతో పాటు రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన స్వర్ణకారులు ఇక్కడ పని చేస్తున్నారు. మిషనరీ అందుబాటులో లేని రోజుల్లో ఇక్కడి స్వర్ణకారులు చేసిన ఆభరణాలకు మంచి గుర్తింపు ఉండేది. బెంగాల్ రాష్ట్రానికి చెందిన స్వర్ణకారులు అత్యధికంగా ప్రొద్దుటూరులో పని చేస్తున్నారు. కోరిన డిజైన్లలో నగలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు సిద్ధహస్తులు. వివాహ ముహూర్తాలు, పండుగలు, అక్షయ తృతీయ రోజున ప్రొద్దుటూరు గోల్డ్ మార్కెట్ నూతన శోభను సంతరించుకుంటుంది. ఆన్‌లైన్‌ధరల ప్రకారం బంగారం విక్రయాలు నిర్వహిస్తారు. దీంతో ఏ షాపునకు వెళ్లినా ఒకటే ధర ఉంటుంది. అందువల్ల ప్రొద్దుటూరు బంగారాన్ని అందరూ ఇష్టపడతారు. దీంతో ప్రొద్దుటూరు ఫుల్ ఫేమస్ అయ్యింది. పసిడిపురిగా పేరుగాంచింది.

# పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ!

దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమేటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఎఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని



అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణ పరిమితుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షితంగా ఉండటానికి ఆదాయ వనరుల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి.

# నరాలు తెగే ఉత్కంఠ.. ఆఖరికి..

## స్పోర్ట్స్

వన్డే ప్రపంచకప్ ఆడాలన్న స్కాట్లాండ్ ఆశలు ఆవిరయ్యాయి. ఐసీసీ టోర్నీ బరిలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో స్కాటిష్ జట్టు ఓటమిపాలైంది. కాగా ఈ ఏడాది సెప్టెంబర్ - అక్టోబర్‌లో భారత్ వేదికగా మహిళల వన్డే వరల్డ్‌కప్ టోర్నీ జరుగనున్నట్లు విషయం తెలిసిందే.

**ఒక్క వికెట్ తేడాతో**

ఈ నేపథ్యంలో పాకిస్తాన్ వేదికగా ఇందుకు సంబంధించి క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జరిగిన వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్ టోర్నీ లీగ్ మ్యాచ్‌లో ఐర్లాండ్ ఒక్క వికెట్ తేడాతో స్కాట్లాండ్‌ను ఓడించింది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ గెలిచి... శనివారం పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఓడిపోతే స్కాట్లాండ్ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించేది. కానీ స్కాట్లాండ్ ఆశలపై ఐర్లాండ్ నీళ్లు కుమ్మరించింది.

**కేథరీన్ బ్రైస్ అజేయ సెంచరీ వృథా**

లాహోర్ వేదికగా ఐర్లాండ్‌తో పోరులో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 268 పరుగులు సాధించింది. కెప్టెన్ కేథరీన్ బ్రైస్ 137 బంతుల్లో 131 నాటౌట్‌తో 14 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీ చేసి స్కాట్లాండ్‌కు గౌరవప్రద స్కోరు అందించింది.

**నరాలు తెగే ఉత్కంఠ.. ఆఖరికి..**

అనంతరం ఐర్లాండ్ జట్టు సరిగ్గా 50 ఓవర్లు ఆడి 9 వికెట్లు కోల్పోయి 269 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్లు సారా ఫోర్బ్స్ (55బీ 6 ఫోర్లు), కెప్టెన్ గ్యాబీ



లూయిస్ (61బీ 9 ఫోర్లు), లౌరా డెలానీ (57 నాటౌట్‌బీ 4 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేసి ఐర్లాండ్ విజయంలో ముఖ్యపాత్ర పోషించారు. ఆరు జట్లు పోటీపడుతున్న ఈ క్వాలిఫయింగ్ టోర్నీలో స్కాట్లాండ్, ఐర్లాండ్ తమ ఐదు లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసుకొని నాలుగు పాయింట్లతో వరుసగా మూడో, నాలుగో స్థానంలో నిలిచాయి.

**పాక్ బెర్తు ఖరారు**

ఇక చివరి రౌండ్ లీగ్ మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్ జట్టుతో పాకిస్తాన్.. థాయ్‌లాండ్ జట్టుతో వెస్టిండీస్ తలపడతాయి. ఇదిలా ఉంటే.. హ్యాట్రిక్ విజయాలతో పాకిస్తాన్ ఇప్పటికే వరల్డ్‌కప్‌కు అర్హత పొందగా... రెండో బెర్త్ కోసం బంగ్లాదేశ్, వెస్టిండీస్ రేసులో ఉన్నాయి. బంగ్లాదేశ్ ఆరు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

## పంజాబ్ ఆల్‌రౌండర్‌కు నయా వాల్ మాస్ వార్నింగ్



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ నిరాశజనకంగా ఆడుతున్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో చాలా తక్కువ పరుగులు చేసి, స్థిరత లేకపోవడంతో పుజారా ఘాటుగా స్పందించారు. "ఇప్పటికైనా మేలుకో" అంటూ పుజారా హెచ్చరించగా, మరో ఆటగాడైతే జట్టులో ఉండే అవకాశం లేదని పేర్కొన్నారు. అభిమానులు, నిపుణులు మాక్స్‌వెల్ ఫామ్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, అతను తటస్థంగా కాకుండా బాధ్యతతో ఆడాలని సూచనలు వస్తున్నాయి. పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌కు ఈ ఐపీఎల్ 2025 సీజన్ ఇప్పటివరకు పూర్తి నిరాశను మిగిల్చింది. మెగా వేలంలో రూ. 4.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయబడ్డ మాక్స్‌వెల్, తన ప్రదర్శనతో అస్సలు న్యాయం చేయలేకపోతున్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో కేవలం 8.20 సగటుతో 41 పరుగులు మాత్రమే చేసి, బంతితో కొంచెం మెరుగ్గా 4 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. బ్యాట్‌తో చూపిన దారుణమైన ప్రదర్శనపై భారత జట్టు మాజీ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, మాక్స్‌వెల్‌కి ఘాటు హెచ్చరిక జారీ చేశారు. మాక్స్‌వెల్ మెల్బోర్న్‌లో అవసరం ఉందని, ఇదే స్థాయిలో ప్రదర్శన ఇచ్చిన మరే ఆటగాడైనా ఇప్పటికే జట్టు నుండి బయటపడిపోయేవాడని పుజారా పేర్కొన్నారు. మాక్స్‌వెల్ తన ఆటను ఎలా ఆడుతున్నాడో, ఐపీఎల్‌ను ఎలా అర్థం చేసుకుంటున్నాడో ఎప్పటికప్పుడు మారడం లేదని, ఎనిమిది-పది సంవత్సరాల క్రితం ఎలా ఆడాడో ఇప్పుడు కూడా అలానే వ్యవహరిస్తున్నాడని పుజారా వ్యాఖ్యానించారు. "ఒక ఆటగాడిగా మెల్బోర్న్‌ల సమయం వచ్చిందని నాకనిపిస్తుంది," అంటూ జియోహాట్ జిత్తులు డిజిట్ క్రికెట్ లైవ్ టైమ్ అవుట్ షోలో వ్యాఖ్యానించారు. ఐపీఎల్‌లో మాక్స్‌వెల్ కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, అతని స్థిరత్వం ఎప్పటికీ ప్రశ్నార్థకంగా మారిన అంశంగా నిలుస్తోంది. అభిమానులు, క్రికెట్ నిపుణులు అతని ఫామ్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పుజారా మాటల్లో, "మీరు ఫ్రాంచైజీలో భాగమవడమనేది ఒక గొప్ప అవకాశం. జట్టు కోసం మీరు బాధ్యతగా ఉండాలి. మీరు ప్రదర్శన ఇవ్వకపోతే, విమర్శలు సహజం. మాక్స్‌వెల్ మళ్లీ నిలదొక్కుకోవాలి. ప్రస్తుతానికి అతను మాక్స్‌వెల్ కాబట్టి జట్టులో కొనసాగుతున్నాడు. ఇదే ఇంకొక ఆటగాడు అయితే అతనికి ఇదే అవకాశం లభించేది కాదు," అని స్పష్టం చేశారు. మాక్స్‌వెల్ తన ఆటతీరు మార్చుకోవాల్సిన అవసరం ఉందని, క్యాజువల్‌గా కాకుండా పూర్తి బాధ్యతతో ఆడాల్సిన సమయం ఇదే అని పుజారా సూచించారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, వర్షం కారణంగా ఆలస్యం అయిన ఈ మ్యాచ్ 14 ఓవర్లకు పరిమితం చేశారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ తరపున టిమ్ డేవిడ్ 26 బంతుల్లో 50 పరుగులతో అర్ధ సెంచరీ చేయగా, మొత్తం జట్టు తొమ్మిది వికెట్లు కోల్పోయిన 95 పరుగులు మాత్రమే చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, మార్కో జాన్సెన్ కీలక వికెట్లు తీసి ఆర్‌సీబీని కష్టాల్లోకి నెట్టారు. లక్ష్యఛేదనలో పంజాబ్ కింగ్స్ జట్టు 12.1 ఓవర్లలోనే విజయాన్ని సాధించింది. నెహాల్ వాధేరా 19 బంతుల్లో 33 పరుగులతో చమకగా ఆడాడు.

# టీమిండియాలో చోటు దక్కని ప్లేయర్?

క్రికెట్ అంటే ప్రతిరోజూ ఏవో రికార్డులు నమోదవుతూనే ఉంటాయి. కొన్ని రికార్డులు బద్దలవుతుంటాయి. ఈ జెంటిల్‌మెన్ గేమ్‌లో ఆటగాళ్ళు తమ బలమైన ప్రదర్శనతో తమ జట్టుకు విజయాలు అందిస్తూ, తమ ఖాతాలో పలు రికార్డులు లిఖించుకుంటారు. వీటిలో కొన్ని ఇప్పటికీ అసాధ్యంగానే ఉన్నాయి. అయితే, కొందరు ప్లేయర్లు కూడా తమ ప్రాబల్యాన్ని పటంగా పెట్టి మైదానంలో సత్తా చాటుతుంటారు. వీరిలో కొందరు మాత్రమే వెలుగులోకి వస్తుంటారు. ఇప్పుడు చెప్పబోయే క్రికెటర్ కూడా అసాధారణ ప్లేయర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. క్రిస్ గేల్, ఏబీ డివిలియర్స్, విరాట్ కోహ్లీ, వివ్ రిచర్డ్స్ వంటి దిగ్గజ బ్యాట్స్ మెన్స్ కూడా ఊహించలేని ఘనతను సాధించిన ఈ భారత క్రికెటర్.. కెరీర్‌లో మాత్రం విఫలమయ్యాడు. 20 ఓవర్ల క్రికెట్‌లో సెంచరీ చేయడం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా గొప్ప విషయం. ఈ ఫార్మాట్‌లో ఒక ఆటగాడి బ్యాట్ నుంచి వందకు పైగా పరుగులు రావడం చాలా అరుదు. అంతర్జాతీయ టీ20ల్లో కూడా సెంచరీలు చేసిన ఆటగాళ్ల సంఖ్య చాలా తక్కువగానే కనిపిస్తుంది. అయితే ఈ ఫార్మాట్లో డబల్, ట్రిపుల్ సెంచరీ గురించి ఆలోచించడం కూడా ఓ జోకేలా అనిపిస్తుంది. కానీ, భారత్ నుంచి వచ్చిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్ అసాధ్యమైన దానిని సాధించి ఔరా అనిపించాడు. ఫ్రెండ్స్ ఎలెవన్‌తో జరిగిన మ్యాచ్ లో మోహిత్ అహ్లావత్ 72 బంతుల్లో 300 పరుగులు సాధించాడు. దీని



కారణంగా మావి ఎలెవన్ 20 ఓవర్లలో 416 పరుగులు చేయగలిగింది. దీనికి సమాధానంగా, ఫ్రెండ్స్ స్కోరు బోర్డులో 200 పరుగులు నమోదు చేసింది. దీంతో 216 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. మోహిత్ అహ్లావత్ దేశీయ క్రికెట్ కెరీర్ గురించి మాట్లాడితే, అతను ప్రస్తుతం సర్వీసెస్ జట్టు తరపున ఆడుతున్నాడు. కానీ, దీనికి ముందు అతను ఢిల్లీ జట్టులో ఒక భాగంగా ఉన్నాడు. అతను 14 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 386 పరుగులు చేశాడు. అయితే, 31 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 836 పరుగులు చేశాడు. అలాగే, 22 టీ20 మ్యాచ్‌ల్లో 492 పరుగులు చేశాడు.



# ఎందుకీ పైశాచిక ఆనందం

## సినిమాను చంపే హక్కు మీకు లేదు.. మిమ్మల్ని క్షమించకూడదు

నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూలు వస్తున్నాయి. మిశ్రమ స్పందన మధ్య సినిమా తొలిరోజు దాదాపు రూ.5 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. డిస్ట్రిబ్యూటర్లు పెట్టిందంతా మంగళవారం లోపు తిరిగి వచ్చేస్తుందని కళ్యాణ్ రామ్ ధీమాగా ఉన్నాడు. అయితే విజయశాంతి మాత్రం సినిమాకు నెగెటివ్ రివ్యూ ఇచ్చినవారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం ఏర్పాటు చేసిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్‌లో విజయశాంతి మాట్లాడుతూ.. సినిమాను ఖూనీ చేద్దామనుకునే వారికి మా హెచ్చరిక.. సినిమాలపై తప్పుడు ప్రచారం చేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి. కొంత మంది కావాలనే శాడిజంతో సినిమాల్ని ఇబ్బందిపెడుతున్నారు. ప్రతి ఒక్క మూవీ ఆడాలనేది మా కోరిక. బాగున్న సినిమాను బాగా లేదని, బాగోలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం ఏంటి? చిన్న మూవీ అయినా పెద్ద మూవీ అయినా ఎన్నో ఆశలతో పరిశ్రమలోకి వస్తారు. సినిమా నచ్చకపోతే చూడకండి, నిశ్శబ్దంగా ఉండండి. సినిమా నచ్చలేదని.. ఖూనీ చేద్దామని కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. థియేటర్లలో ప్రజలు మా మూవీ చూసి అద్భుతంగా ఉందంటున్నారు. ప్రజలకు నచ్చిన సినిమాలపై మీకెందుకు అంత పైశాచిక ఆనందం. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి.. అంతేకానీ మంచి చిత్రాలను చంపే హక్కు మీకు లేదు. సినిమా ఇండస్ట్రీని బతికించండి. సినిమాను చంపేస్తే కొన్ని జీవితాలు పోతాయి. కోట్లు ఖర్చుపెట్టి తీసే సినిమాలను నాశనం చేసేవాళ్లను జీవితంలో క్షమించకూడదు అని విజయశాంతి పేర్కొంది.



# పెళ్లిపై నమ్మకం లేదు

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె తోపు హీరోయిన్. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో కుర్ర హీరోయిన్లకు గుబులు పుట్టిస్తోంది. 41 ఏళ్ల వయసులోనూ ఏమాత్రం తరగని అందం.. చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటుంది. ఇటీవలే ఓ భారీ బ్లా బస్టర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన ఈ అమ్మడు.. ఇప్పుడు మరో మూవీతో థియేటర్లలో సందడి చేయబోతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు.. పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆమె మరెవరో కాదు.. త్రిష. నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అయితే త్రిష ప్రేమ, పెళ్లి గురించి రోజుకో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే ఎన్నోసార్లు త్రిష పెళ్లి గురించి వార్తలు రాగా.. తాజాగా మరోసారి వివాహం గురించి తన అభిప్రాయాన్ని బయటపెట్టింది. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని తెలిపిందే. ప్రస్తుతం త్రిష థగ్ లైఫ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న త్రిష.. తాజాగా తనకు పెళ్లి పై ఉన్న అభిప్రాయాన్ని బయటపెట్టింది. మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి ? అని అడగ్గా.. త్రిష మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకంలేదు. నాకు పెళ్లి అయినా ఓకే.. కాకపోయినా ఫర్వాలేదు" అంటూ చెప్పుకొచ్చింది.

# మలయాళంలో హిట్.. తెలుగు రిలీజ్ ఎప్పుడంటే?



గతేడాది రిలీజైన మలయాళ డబ్బింగ్ సినిమా 'ప్రేమలు'.. తెలుగు ప్రేక్షకుల్ని కూడా బాగానే అలరించింది. ఇందులో హీరోగా చేసిన నస్లేన్ ఇప్పుడు మరో క్రేజీ మూవీతో టాలీవుడ్ లోకి రాబోతున్నాడు. ఆ చిత్ర ట్రైలర్ ని తాజాగా రిలీజ్ చేశారు. ఈ నెల 10న మలయాళంలో రిలీజైన 'జింఖానా' సినిమా హిట్ అయింది. మెగాస్టార్ మమ్ముట్టి 'బజూక'తో పోటిపడి మరీ ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ఏప్రిల్ 25న తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ బట్టి చూస్తే.. అల్లెప్పీలో కొందరు ఆవారా కుర్రాళ్లు అనుకోకుండా బాక్సింగ్ నేర్చుకోవాల్సి వస్తుంది. ప్రారంభంలో కామెడీగానే ఉంటారు గానీ తర్వాత సీరియస్ బాక్సర్స్ అయిపోతారు. మరి చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది.



# మహేష్ బాబు మిస్సైన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టిన రామ్ చరణ్

సాధారణంగా సినీరంగంలో ఒక హీరో మిస్సైన సినిమాను మరో చేయడం సహజం. కొన్నిసార్లు ఒక హీరో ఖాతాలో పడాల్సిన హిట్స్ మరో హీరోకు చేరుతుంది. అలాగే కొన్ని డిజాస్టర్స్ సైతం అందుకుంటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా కూడా అలాంటిందే. నిజానికి సూపర్ స్టార్ మహేష్ బాబు చేయాల్సిన ఈ సినిమా అనుకోకుండా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో భారీ విజయాన్ని అందుకున్నారు రామ్ చరణ్. తెలుగు చిత్రపరిశ్రమలో కృష్ణ వారసుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు మహేష్, రాజకుమారుడు, యువరాజు, మురారి వంటి చిత్రాలతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఇక పోకిరి సినిమా తర్వాత మహేష్ కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. పోకిరి సినిమాతో అటు మాస్ హీరోగాను ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అయితే మీకు తెలుసా.. మహేష్ బాబు చేయాల్సిన ఓ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు చరణ్. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా..? అదే ఎవడు. వంశీ పైడిపల్లి మొదట ఈ సినిమాని మహేష్ బాబుతో తీయాలని భావించారట. అయితే అప్పటికే వరుస సినిమాలతో మహేష్ బాబు బిజీగా ఉండడంతో రెండేళ్లు సమయం పడుతుందని తెలిసిందట. మహేష్ బాబు హీరోగా.. జూనియర్ ఎన్టీఆర్ ను అతిథి పాత్రలో తీసుకోవాలని భావించారట. కానీ ఆ సమయంలో తారక్ ఈ గెస్ట్ రోల్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదట. దీంతో ఈ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ సినిమాలో మహేష్ బాబు స్థానంలో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ స్థానంలో అల్లు అర్జున్ నటించారు. ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో కాజల్, శ్రు తి హాసన్ హీరోయిన్లుగా నటించగా.. ఈ చిత్రంలోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహేష్ బాబు డైరెక్టర్ రాజమౌళీ తెరకెక్కిస్తున్న సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అటు రామ్ చరణ్ పెద్ది మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.



# తెలుగు నటుడి కారు బీభత్సం..

## వాహనాలపైకి దూసుకెళ్లడంతో ఇద్దరికి గాయాలు

తమిళనాడు చెన్నైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. తెలుగు నటుడు, జాతీయ అవార్డు గ్రహీత బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. ఎక్కడుతంగల్ – చెన్నై ఎయిర్‌పోర్ట్ రోడ్డులో అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబీ సింహా కారు ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తోంది. ఈ క్రమంలో అలందూర్ మెట్రో స్టేషన్ వైపు ఉన్న కత్తిపార ఫ్లైఓవర్ దిగుతుండగా కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో నటుడు కారులో లేడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ప్రమాదంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు సహా ఆరు వాహనాలు దెబ్బతిన్నాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని డ్రైవర్ పుష్పరాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాబీ సింహా.. చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య', కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు-2', రవితేజ 'డిస్కో రాజా', రజాకార్ తదితర చిత్రాల్లో నటించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com